ప్రజాశక్తి

సోమవారం 24 నవంబర్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ధాన్యం రైతులకు తుపాను దడ

వర్షాల హెచ్చరికలతో వరిని కాపాడుకునేందుకు ప్రయత్నాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి తుపానుగా రూపాంతరం చెందితే పైర్లకు ముప్పు ఏర్పడనుంది. తుపానుతో వరితో పాటు పత్తి, మిర్చి, ఇతర పంటలన్నీ దెబ్బతినే ప్రమాదం నెలకొంది.ప్రధానంగా జిల్లాలో వరికోతలు ప్రారంభం అయ్యాయి. కృష్ణాపశ్చిమ డెల్టా పరిధిలో వరికోతలు ప్రారంభం నేపథ్యంలో భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఏమటని రైతులు ఆందోళన చెందుతున్నారు.

దుగ్గిరాల మండలంలో కోత దశకు వచ్చిన వరిపొలం

వాయుగుండం తుపానుగా మారితే ఈనెల 27 నుంచి డిసెంబరు 2 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. సోమవారం నుంచి చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత వారం రోజులుగా డెల్టా ప్రాంతంలో వరి కోతలు సాగుతున్నాయి. యంత్రాల ద్వారా నూర్పిడి చేస్తున్న అన్నదాతలు ధాన్యంలో తేమ శాతం తగ్గించుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రధానంగా 17 శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే కొనుగోలు కేంద్రాల్లో తిరస్కరిస్తున్నారు. వరికోతలను యంత్రాల ద్వారా చేసి వెంటనే నూర్పిడి చేయడం వల్ల తేమ శాతం అధికంగా ఉంటోంది. మిషన్ల ద్వారా ధాన్యం నూర్పిడి చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్తే అక్కడి అధికారులు, మిల్లర్లు విధిస్తున్న ఆంక్షలు రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో తేమ శాతం 28 వరకు ఉంటుందని మిల్లర్లు చెబుతున్నారు. దీంతో రైతులు ధాన్యం ఆరబెట్టుకుని తీసుకురావాలని అధికారులు తెలిపారు. ధాన్యం ఆరబెట్టుకునేందుకు తగిన వసతులు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగిన స్థలాలు లేక ప్రధానంగా రోడ్డుపై పోయాల్సి వస్తుందని పలువురు రైతులు తెలిపారు. ఈ నేపథ్యంలో వర్షాలు కురిసి ధాన్యం తడిస్తే రంగు మారి మొలకలు వచ్చి పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది.

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 1.55 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. దాదాపు 3.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ప్రస్తుతం కొనుగోలు మందగమనంగా జరుగుతోంది. జిల్లాలో 209 రైతు సేవా కేంద్రాల పరిధిలో 47 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా ఇంకా పూర్తి స్థాయిలో లావాదేవీలు ప్రారంభం కాలేదు. మరో వైపు తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి నేలరాలిపోయే అవకాశం ఉంది. పూత, పిందే రాలిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఎదుగుదల దశలో ఉన్న మిర్చి పైర్లు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇదిలా ఉండగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు టార్పాలిన్ పట్టాలు కావాలని అధికారులను కోరుతున్నారు. అయితే రైతులకు అవసరమైన పట్టాలు అందుబాటులో లేవు. ఇటీవల జిల్లాకలెక్టర్ డెల్టా ప్రాంతంలో పర్యటించినప్పుడు రైతులు ఈ విషయాన్ని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో తక్షణం 2 వేల టార్పాలిన్ పట్టాలు అవసరం అని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పౌరసరఫరాల శాఖ వద్ద దాదాపు 400 వరకు ఉన్నాయి. మరో 1600 పట్టాలు కొనుగోలు చేయాల్సి ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

రూ.178తో జీవనం ఎలా సాధ్యం

- సోషలిజంలోనే అందరికీ ఉపాధి, విద్య, వైద్యం
- సిఐటియు గుంటూరు జిల్లా మహాసభ సందర్భంగా బహిరంగ సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఆటంకాలు, అవరోధాలు ఎదురైనా భవిష్యత్ మాత్రం ఎర్రజెండాదేనని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు అన్నారు. సిఐటియు గుంటూరు జిల్లా 11 మహాసభ సందర్భంగా స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్‌లో ఆదివారం బహిరంగ సభ నిర్వహించారు. సభకు సిఐటియు పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు అధ్యక్షత వహించగా నర్సింగరావు మాట్లాడుతూ అశేష త్యాగాలు, ప్రాణాలు పణంగా పెట్టి తాడేపల్లి ప్రాంతంలో ఎర్రజెండా ఉద్యమాన్ని నిర్మించిన మేక అమరారెడ్డి, బండారు ముత్యాలు, వెన్నపూస మాలకొండరెడ్డి ఎత్తిన జెండాను మున్ముందుకు తీసుకుపోతామన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.178గా ప్రభుత్వాలు నిర్ణయించాయని, ఈ మొత్తంతో జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ధరలు పెరుగుతున్నా జీతాలు, వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. కార్మికులను పాలకపార్టీలు ఇక్కట్లు పాల్జేస్తున్నాయని, 8 గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానం తెచ్చారని మండిపడ్డారు. అందరికీ ఉపాధి, విద్య, వైద్యం సోషలిజంలోనే సాధ్యమని, దీని సాధనకు కార్మికవర్గం పూనుకోవాలని చెప్పారు. హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాజధాని ప్రాంతంలో స్థానిక భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించడం లేదని, వలస కూలీలను తెచ్చి వెట్టిచాకిరి చేయిస్తున్నారని

2లో

పల్నాటి ఉత్సవాల్లో చివరిరోజు అపశృతి

నీటిలో విద్యుత్ తీగ తెగిపడి ఆచారవంతుడు మృతి

ప్రజాశక్తి - కారంపూడి

పల్నాటి వీరారాధన ఉత్సవాల్లో చివరి రోజైన ఆదివారం జరిగిన కల్లిపాడు ఘట్టంలో అపశృతి చోటుచేసుకుంది. దైవాలు (విగ్రహలు) కడిగేందుకు ఆచారవంతులు నాగులేరులో దిగే సమయంలో విద్యుత్ వైరు తెగి నీటిలో పడింది. అప్పటికే నీటిలో దిగిన ఇద్దరు ఆచారవంతులైన పల్లపు జాలానరసింహం (45), అంకారావుకు షాక్ కొట్టి పడిపోయారు. ఇది గమనించిన కొందరు పెద్దగా కేకలు వేయడంతో మిగతావారెవ్వరూ నీటిలో దిగలేదు. తర్వాత విద్యుత్ సరఫరాను నిలిపేయించి... పడిపోయిన ఇద్దర్నీ స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా జాలా నరసింహారావు మృతి చెందాడు. అంకారావుకు ప్రాథమిక వైద్యం అనంతరం నరసరావుపేటకు తరలించారు. మృతుడు చిలకలూరిపేటకు చెందిన వ్యక్తి కాగా భార్య, ఇద్దరు పిల్లలున్నారు. క్షతగాత్రుడు అంకారావు ప్రకాశం జిల్లా పుల్లలచెరువుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. సాధారణంగా విగ్రహాలను కడిగే సందర్భంలో భారీగా ఆచారవంతులు, జనం నీటిలో దిగుతుంటారు. ప్రస్తుతం ముందుగానే స్థానికులు అప్రమత్తం చేయడంతో భారీ ముప్పే తప్పినట్లయింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యు, విద్యుత్ శాఖాధికారులు ఘటనా స్థలికి చేసుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎపిసిపిఎస్, ఎపిఎన్‌జిఒ సంఘాల నాయకులు

10న సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 10న సిపిఎస్ రద్దు చేసి, ఒపిఎస్ పునరుద్ధరించాలని కోరుతూ గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఆత్మగౌరవ సభ నిర్వహిస్తామని ఎపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలరెడ్డి తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను స్థానిక ఎన్‌జిఒ హోంలో ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఘంటలసాల శ్రీనివాస రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగూర్‌షరీఫ్‌తో కలిసి ఆదివారం విడుదల చేశారు. తిరుమలరెడ్డి మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పాద్రయాత్రలో హామీ ఇచ్చారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో గెలిచిన రోజు సిపిఎస్ ఉద్యోగుల సమస్యకు ఒక సంవత్సరంలోగా పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇంత వరకూ హామీలు నెరవేరలేదన్నారు. ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి రాష్ట్రంలో ఉన్న 3.5 లక్షల సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం కలుగచేయాలని, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఎపిసిపిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దయానందకుమార్, వెంకట్, విజయ్, నరసింహారెడ్డి, ప్రదీప్, గణేష్ పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు

- జనవరికి మాతాశిశుసంరక్షణ కేంద్రం పూర్తి చేస్తాం
- ప్రజాశక్తితో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ

8లో

మందులేసుకున్న కొద్దిసేపటికే యువతి మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆస్పత్రి వద్ద కుటుంబీకుల ఆందోళన

ప్రజాశక్తి - వినుకొండ

కడుపు నొప్పితో ఆసుపత్రికి వెళ్లిన యువతి ఇంటికి రాగానే వైద్యులు ఇచ్చిన మందులు వేసుకుని చనిపోయిందని ఆస్పత్రి వద్ద మృతురాలి కుటుంబీకులు ఆందోళనకు దిగారు. బాధితుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా పొట్లపాడు గ్రామానికి చెందిన యాదగిరి లక్ష్మి (20) కడుపు నొప్పితో బాధపడుతూ వినుకొండ పట్టణంలోని మాధవ అనే ప్రైవేటు ఆస్పత్రికి శనివారం వెళ్లగా వైద్యులు సెలైన్‌పెట్టి సాయంత్రానికి మందులిచ్చి పంపించారు. ఇంటికి వెళ్లిన లక్ష్మీ... వైద్యులిచ్చిన మందులు వేసుకున్న కొద్దిసేపటికి అస్వస్థతకు గురికావడంతో అదే ఆస్పత్రికి తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆమె కుటుంబీకులు ఆదివారం తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం వరకూ ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. రోగ నిర్ధారణ చేయకుండా నిర్లక్ష్యంగా మందులివ్వడం వల్లే ఇలా జరిగిందని, వైద్యులు, ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే తామిచ్చిన మందుల్లో లోపం లేదని, కావాలంటే అవే మందులు తామూ వేసుకుంటామని ఆస్పత్రి వైద్యులు బదులిచ్చారు. మృతికి కారణాలు తెలుసుకోవాలొంటే పోస్టుమార్టం చేయించుకోవాలని అన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఇరుపక్షాలతో చర్చించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతురాలికి ఇటీవలే వివాహం కాగా భర్త యోగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ ప్రభాకర్ తెలిపారు.

రహదారి పక్కన వ్యర్థాలను పరిశీలిస్తున్న శ్రీనివాసరెడ్డి

నడవడానికీ ఇబ్బందికరంగా నరసరావుపేట రహదారులు

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పేటలో పారిశుధ్యం అధ్వానంగా తయారై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మున్సిపాలిటీలో తగిన నిధులు ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు ఎందుకు చేపట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన పాలపాడు రోడ్డు, రామిరెడ్డిపేటలో పర్యటించారు. వల్లపచెరువు రోడ్డు పూర్తిగా గుంతల మయమై వాహనాలు ప్రయాణించడానికే కాకుండా పాదాచారులు కూడా రోడ్డుపై నడవడానికి ఇబ్బందిగా ఉందన్నారు. అదే రోడ్డులో జంతు కాళేబరాలతో ఆ మార్గంలో దుర్గంధం వెదజల్లుతుందన్నారు. వల్లపచెరువు నుంచి నీరు నిత్యం కిందకి పారుతున్న కారణంగా మార్గం దెబ్బతిందని చెప్పారు. వృథాగా పోతున్న నీరు సంరక్షిస్తే ప్రజల అవసరాలు తీర్చే అవకాశం ఉందన్నారు. వల్లపచెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తే వాకర్స్‌కు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రహదారుల అభివృద్ధి, పారిశుధ్య మెరుగుదలకు ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి పెట్టాలని కోరారు.

రూ.178తో జీవనం ఎలా సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. కార్మిక చట్టాలు అమలు జరగడంలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలో చర్చించి పోరాట కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అండగా సిఐటియు పోరాటం కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు దయా రమాదేవి, కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కార్మిక వర్గానికి ద్రోహం చేస్తున్నాయని, కార్మిక వర్గం చైతన్యవంతమై పాలకుల విధానాలపై ఐక్య పోరాటం కొనసాగించాలని అన్నారు. అప్పుడే హక్కులను పరిరక్షించుకోగలమని చెప్పారు. బహిరంగ సభలో రాష్ట్ర నాయకులు వై.నేతాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ, అధ్యక్షులు బి.లక్ష్మణరావు, నాయకులు బి.వెంకటేశ్వర్లు, ఎవిఎన్ కుమారి, కె.లక్ష్మి, ఎన్.శివాజీ, ఎం.రవి, సిహెచ్ నాగబ్రహ్మాచారి, డి.వెంకట్‌రెడ్డి, ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

26న లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 26న నరసరావుపేటలో జరగనున్న కార్మిక, కర్షక నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్స్‌ని రద్దు చేసి కార్మిక చట్టాల్ని పునరుద్ధరించి రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలన్నారు. బస్టాండ్ దగ్గర నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు జరగనున్న నిరసన ర్యాలీలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై మాట్లాడతారన్నారు. ఏఐటియుసి కార్యనిర్వాహణ జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, నాయకులు శ్రీను సిహెచ్ నాగేశ్వర రావు, వెంకయ్య, అంజిరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

టెట్‌పై పార్లమెంట్‌లో చర్చించాలి

ఉపాధ్యాయుల సమస్యలపై జాతీయ స్థాయి వరకూ ఉద్యమాలకు ఉపాధ్యాయ సంఘాల పిలుపు : యుటిఎఫ్

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణ, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమే యుటిఎఫ్ ప్రధాన లక్ష్యమని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ అన్నారు. నరసరావుపేటలోని యుటిఎఫ్ పల్నాడు జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశానికి జిల్లా సహాధ్యక్షులు జెవిడి నాయక్ అధ్యక్షత వహించగా ప్రసాద్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వల్ల లక్ష మందికి పైగా టెట్ పరీక్ష రాయాల్సిన పరిస్థితి వచ్చిందని, దీనిపై ఉపాధ్యాయ సంఘాలు, అనేక రాష్ట్రాలు రివ్యూ పిటిషన్ వేశాయని, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ కూడా రివ్యూ పిటిషన్ వేస్తానని ప్రకటించినా వేయలేదని అన్నారు. రానున్న పార్లమెంటు సమావేశాలలో టెట్‌పై చర్చించాలన్నారు. విద్యారంగ సమస్యలు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 9, 10 తేదీల్లో డివిజన్ కేంద్రాల్లో, 18న జిల్లా కేంద్రాల్లో, జనవరి మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 29న ఢిల్లీలో జాతీయ స్థాయిలో పోరాటాలకు ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయని, ఇందులో యుటిఎఫ్ అగ్రభాగాన ఉంటుందని అన్నారు. టెట్ దరఖాస్తు గడువు నేటితో ముగుస్తున్న నేపథ్యంలో మరో 3 రోజుల పాటు పొడిగించాలని, డిసెంబర్ 15 తర్వాత టెట్ పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి తప్పిస్తామనే విద్యాశాఖ మంత్రి హామీని అమలు చేయాలన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 220 రోజులు పనిచేయాలని ఆదేశాలు తగదన్నారు. ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సెలవు పెడితే ఎంఈఓలు సమస్యను పరిష్కరించాలని, ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బోధనేతర పనులకే అధిక సమయం కేటాయించాల్సి వస్తే నాణ్యమైన విద్య బోధన సాధ్యం కాదన్నారు. యాప్‌లో భారంతో ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్మయోగి ఎస్ఎఎస్ ప్రోగ్రాములు అప్లోడ్ చేయలేదని ఉపాధ్యాయులకు ఇచ్చిన షోకాజు నోటీసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలలకు పర్మినెంట్ వార్డెన్‌ను కమాటిలను, ఎఎన్ఎంలను నియమించాలన్నారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు, గౌరవాధ్యక్షులు షేక్ ఖాసీం పీరా, సహాధ్యక్షులు ఎ.భాగేశ్వరీదేవి, రాష్ట్ర నాయకులు పి.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

100 రోజుల పర్యటనకు భాష్యం ప్రవీణ్ శ్రీకారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తన నియోజకవర్గంలో '100 రోజులు - 100 గ్రామాలు' కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం క్రోసూరు మండలం ఎర్రబాలెం నుంచి ప్రారంభించారు. ప్రజల వద్దకే పాలన స్ఫూర్తితో ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలను గ్రామంలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని రూపొందించినట్టు భాష్యం ప్రవీణ్ తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తెలుసుకోవడం, పరిష్కారానికి కృషి చేయడం, ప్రజలతో మమేకం కావడం లక్ష్యంగా 100 రోజుల పర్యటనకు శ్రీకారం చుట్టామన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నశీర్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు,నియోజకవర్గ పరిశీలకులు నల్లపాటి రాముతో ఆయన ఈ పర్యటనకు శ్రీకారం చుట్టారు. క్రోసూరు మండలం ఎర్రబాలెం లో పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా విని పరిష్కారం కోసం చర్యలు కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారం, మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రణాళికా బద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామాల అభివద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అధికారం చేపట్టిన నాటి నుండి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉన్నాని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా ప్రజల వద్దకు వెళ్ళే విధంగా వినూత్న కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నిత్యం ప్రజలతో ఉండాలన్న లక్ష్యంతో గ్రామాల పర్యటన ప్రారంభించడం అభినందనీయం అన్నారు. ప్రజా ప్రతినిధి నిత్యం ప్రజల్లో ఉండాలన్న భావనతో వినూత్నంగా అన్ని గ్రామాల్లో పర్యటించేలా ఏర్పాట్లు ముదావాహం అన్నారు.

మంటలను అదుపుచేసే ప్రయత్నంలో అగ్నిమాపక సిబ్బంది

వార్త మెయిన్ పేజీలో

ప్రమాద స్థలిని పరిశీలిస్తున్న పోలీసులు, అధికారులు

బూడిదైన రషీద్ మృతదేహం

బయోడీజిల్ నిల్వ కేంద్రంలో అగ్ని ప్రమాదం వాటిల్లి యువకుడు సజీవ దహనమైన ఘటన రెంటచింతల మండలం పాలువాయి జంక్షన్ సమీపంలో ఆదివారం జరిగింది. గురజాలకు చెందిన చెందిన షేక్ షరీఫ్ ఈ నిల్వ కేంద్రాన్ని నిర్వహిస్తుండగా తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు ఎగసిపడ్డాయి. అదే సమయంలో షెడ్డులో స్టీల్ క్యాన్లకు డీజిల్‌ను నింపుతున్న షరీఫ్ మేనల్లుడైన గురజాలకు చెందిన రషీద్ మంటలో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. కొంత దూరంలో ఉన్న మరొకరికి మంటలు అంటుకోగా గమనించిన ఒక వాహన డ్రైవర్, క్లీనర్ అతన్ని కాపాడి ఆస్పత్రికి తరలించారు. నిల్వ కేంద్రం ఏర్పాటు, ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు, అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

డెల్టా రైతుల్లో తుపాను కలవరం

ప్రజాశక్తి - దుగ్గిరాల

మొంథా తుపాను చేసిన నష్టాన్ని మరువకముందే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం డెల్టా రైతుల గుండెల్లో రైళ్ల పరిగెత్తిస్తోంది. 26వ తేదీ నాటికి తుపానుగా మారవచ్చనే వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో పంటను ఎలా కాపాడుకోవాలా? అని రైతులు మల్లగుల్లాలు పడుతున్నారు. డెల్టా ప్రాంతంలో వరి కోతలు సమీపిస్తున్న తరుణంలో తుపాను వస్తే పంటమొత్తం నీటిపాలవుతుంది. ముందుగానే నూర్పిళ్ల చేస్తే తేమ వల్ల ధాన్యానికి బుజు పడుతుందని దీంతో ఏటూ తోచని స్థితిలో రైతులున్నారు. తుపాను వస్తే ధాన్యంతోపాటు డెల్టాలో సాగైన పెసర, మినుము, అరటి, కూరగాయలు, ఆకుకూరలు వాణిజ్య పంటలు కూడా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. దుగ్గిరాల మండల వ్యాప్తంగా ఉన్న 22 వేల ఎకరాల మాగాణి భూముల్లో ఇప్పటికే ఒక్క శాతం కూడా నూర్పిడిలు జరగలేదు. పూర్తిస్థాయిలో నూర్పిళ్లకు మరో 20 రోజులు పడుతుందని రైతులు చెబుతున్నారు. 1200 ఎకరాల్లో మినుము, 250 ఎకరాలలో పెసర సాగవగా ఇవి పూలు, పిందె దశలో ఉన్నాయి. మరో 10 రోజుల వరకు పొలాలకు నీరందించాల్సి ఉంటుంది. ఇందుకుగాను పంట కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో కోతలు ప్రారంభించాలంటే పొలాల్లో నీరు ఎండి పోవాలి. ఈలోగా తుపాను వస్తే పంటమొత్తం పాడవుతుంది. శనివారం వరకు ఎండలు తీవ్రంగా ఉన్నాయి. శనివారం ఎండలు బాగానే ఉన్నా ఆదివారం మధ్యాహ్నం నుండి ఆకాశం మేఘావృతం కావడంతో రైతులు కంగారు పడుతున్నారు.

ఆటో బ్యాటరీలు చోరీ

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్గాపురం గ్రామంలో ఆటో బ్యాటరీలను దొంగిలించారు. ఈ నెల 21వతేదీ రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు జగ్గాపురం పొపురి వంశీ 22వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని దొంగలు ఫిర్యాదు దారుడు, గ్రామానికి చెందిన గొట్టిపాటి రామారావు, యలమండ క్రిష్ణ, బండ్ల రామ్‌కుమార్, బండ్ల కొండలు, మేకల వెంకటేశ్వర్లు, బిండెల బాషా, షేక్ షబ్బర్‌కు చెందిన మొత్తం ఎనిమిది ఆటో బ్యాటరీలను దొంగిలించారు. వాటి ఖరీదు దాదాపు రూ. 60వేలు ఉంటుందని ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు. ఎడ్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుండి రైతన్న వారోత్సవాలు

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేట మండలంలోని, రైతు భరోసా కేంద్రాలు, పంచాయతీ కార్యాలయం వద్ద రైతన్న వారోత్సవాలు నిర్వహించనున్నట్లు అచ్చంపేట మండల వ్యవసాయాధికారి పి వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.

వార్డు సమస్యలు పరిశీలన

ప్రజాశక్తి - దుర్గి

మాచర్ల పట్టణంలో 9వార్డ్‌లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పోరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పర్యటించి వార్డు సమస్యలు పరిశీలించారు. విద్యుత్ సదుపాయం లేదని, రోడ్డు లేదని పలువురు స్థానికులు దుర్గారావు దృష్టికి తీసుకుపోయారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మదార్‌సాహెబ్ దృష్టికి తీసుకుపోయి వార్డు సమస్యలు పరిష్కరిస్తామని హామీ నిచ్చారు. కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జ్ శివ శంకర్ నాయక్, మూడవత్ రెడ్డె నాయక్, చిన్న దాసరయ్యలు పాల్గొన్నారు.

లాంచీ స్టేషన్ ఆదాయం రూ.50 వేలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునకొండను ఆదివారం పర్యాటకులు పెద్ద ఎత్తున సందర్శించారు. ఈ సందర్భంగా విజయపురిసౌత్ లాంచీ స్టేషన్ యూనిట్ మేనేజర్ కే. మస్తాన్ బాబు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి నుంచి పర్యాటకులు స్థానిక లాంచీ స్టేషన్ చేరుకొని లాంచీల ద్వారా కొండను సందర్శించడంతో పర్యాటకశాఖకు రూ.50 వేలు ఆదాయం వచ్చిందన్నారు. నాగార్జున కొండను సందర్శించే పర్యాటకులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల సౌకర్యార్థం లాంచీ సర్వీసులు అందుబాటులో ఉన్నాయన్నారు. పర్యాటకులు, విద్యార్థులు లాంచీ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయితే టికెట్ ధర పెద్దలకు రూ.200 కాగా, పిల్లలకు రూ.150గా నిర్ణయించినట్లు తెలిపారు. లాంచీ యూనిట్ మేనేజర్ దత్తకుమార్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయండి

కౌలురైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు చేపట్టిన మీ కోసం రైతన్న కార్యక్రమం ద్వారా ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని ఏపి కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు జి.పిచ్చారావు, వై.రాధాకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సాగు దారులలో కౌలు రైతులే పంటలు పండిస్తున్నారని భూమి లేని కౌలు రైతులకు పెట్టుబడి సహాయం రూ 20 వేలు ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు హామీ ఇచ్చి అమలు చేయకుండా కౌలు రైతులను మోసం చేశారన్నారు. ఇప్పటికే వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ప్రతి కౌలు రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అర్హులైన కౌలు రైతులను గుర్తించనేలేదని అమలుకు సంబంధించి ఎటువంటి విధివిధానాలను ప్రకటించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కౌలు రైతుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా భూమి లేని కౌలు రైతులను గుర్తించి అన్నదాత సుఖీభవ పథకం రూ 20 వేలు ఒకే విడతలో ఇచ్చి కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. గ్రామాలలో ఆయా రాజకీయ సభలలో పాల్గొనే ప్రజాప్రతినిధులను, అధికారులను కౌలు రైతులు కలిసి అన్నదాత సుఖీభవ పథకం అమలుపై నిలదీయాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రవంకలో మళ్లీ మొసలి కలకలం

ప్రజాశక్తి - దుర్గి

మాచర్ల పట్టణం మధ్య గుండా ప్రవహించే చంద్రవంక వాగులో మొసలి కనపించ టంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈనెల 13వ తేదీన రామా టాకీస్ థియేటర్ ఎదురుగా చంద్రవంక వైపు వెళ్లే రోడ్డు పై భాగంలో మొసలి ఒడ్డున కనిపించింది. ఆవిషయం మరవక ముందే మరో మారు చంద్రవంక ఒడ్డున మొసలి కనిపించింది. ఇది రెండోదని, ఇంతకు మందు కనిపించింది ఇదీ ఒకటి కాదని స్థానికులు చెబుతున్నారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి అధికారి వెంకయ్య, సిబ్బందితో కలిసి మొసలి కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టి పట్టుకోవటానికి ట్రాప్‌లు ఏర్పాటు చేశారు కానీ ఇంత వరకు మొదటి మొసలే పట్టుపడలేదు. ఇప్పుడు రెండో మొసలి కనపడే సరికి వాగు వెంబటి నివాసం ఉండే వారు ఆందోళన చెందుతున్నారు. వెంటనే రెండు మొసళ్లను పట్టుకోవాలని, పిల్లలు పెద్దలు ఆ ప్రాంతం వైపు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

చంద్రవంక ఒడ్డున కనిపించిన మొసలి

గ్రీన్ అంబాసిడర్లకు స్వెటర్లు పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

ముది వయస్సులో నిరాశ్రయులైన వృద్ధులు, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, పెదకూరపాడు పంచాయతీలో పారిశుద్ధ్య, గ్రీన్ అంబాసిడర్లు స్వెటర్ల, చిల్లర వర్తకులకు తోపుడుబండ్లను పెద్దకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ అందించారు. ఆదివారం టిడిపి జిల్లా కార్యదర్శి, పెదకూరపాడు త్రాగునీటి చెరువు అభివద్ధికి చైర్మన్ అత్తిమల రమేష్ పుట్టినరోజు వేడుకలను ఏఆర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిఆర్‌సి ఆర్‌కే శ్రీ చైతన్య పాఠశాల వ్యవస్థాపకులు గుత్త రాము, కవిత సమకూర్చిన తోపుడు బండ్లు అందించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రమేష్ కుమారుడు అర్తిమల్ల రాజశేఖర్ వద్ధాశ్రమంలోని వృద్ధులకు ప్రత్యక్షంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ ప్రజాసేవలో తరించాలని, మరిన్ని ఉన్నత పదవులు రావాలని పలువురు ఆకాంక్షించారు. పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే ప్రవీణ్ , మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెన సాగర్, నాయీ బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ముంతాజ్, పాటి బండ్ల గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు ఏరువ బాలిరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా వాలెడిక్టరీ కార్యక్రమం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామంలోని ఎంఏఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ -ఆధ్వర్యం లో నిర్వహించిన ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ఆదివారం వాలె డిక్టరీ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రసాదరావు తెలి పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దివ్యతేజ మూర్తి హాజరై, విద్యార్థుల సేవా భావాన్ని అభినందించారు. సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందని, ఎన్ఎస్ఎస్ వంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఎంఏఎం కళాశాలల చైర్మన్ ఎం.ఆర్ శేషగిరిరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.రజిని, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గురజాల

గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి బైపాస్ రోడ్డులో ప్రమాదం జరిగి ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న గురజాల శాసనసభ్యులు శ్రీనివాసరావు ప్రమాదాన్ని గమనించి తన కాన్వాయ్ నిలిపి క్షతగాత్రులను అంబులెన్స్ ఎక్కించి ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులతో మాట్లాడి తక్షణ సాయం కింద క్షతగ్రాతులకు రూ.10వేలు అందించారు.

రేపు ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని అన్నవరం గ్రామంలో రేపు (అనగా25) ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ టిడిపి నాయకులు పచ్చవ కోటేశ్వరరావు ఆదివారం తెలిపారు. తన తండ్రి మాజీ డిసి ప్రెసిడెంట్ మోహనరావు జ్ఞాపకార్థం కాటూరి మెడికల్ మెడికల్ కళాశాల సౌజన్యంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుండె, ఊపిరితిత్తులు, లివర్, కంటి వ్యాధులతో పాటు సాధారణ వ్యాధులైన జలుబు, దగ్గు, జ్వరం, బిపి, షుగర్ వంటి వ్యాధులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామన్నారు. అన్నవరం గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

1100 మీకోసం కాల్ సెంటర్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు. నేడు నరసరావుపేట కలెక్టరేట్‌లో యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన సమస్య పరిష్కారం కాకపోతే 1100కు ఫోన్ చేసి పరిస్థితి తెలుసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్సప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపిస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ తెలిపారు.

మండల, గ్రామ కమిటీ పరిశీలకుల నియామకం

ప్రజాశక్తి - కారంపూడి

వైసిపి కారంపూడి మండల గ్రామ పరిశీలకులుగా సీనియర్ వైసీపీ నాయకులను నియమించారని పార్టీ వర్గాలు తెలిపాయి. రెండు గ్రామాలకు కలిపి ఒక పరిశీలకుని చొప్పున నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ నియామకాలు పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టినట్లు మండల పార్టీ అధ్యక్షులు తెలిపారు.

టెట్ నుంచి మినహాయించండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ పరిధిలో పని చేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే.కోటేశ్వర రావు, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు సంయుక్తంగా ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వి ద్యాహక్కు చట్టం 2010కి ముందు నియమించిన వారందరికీ టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పోరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలు/ కో-ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 11-12-2025న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రిందీ విధముగా ఉన్నవి.**

ఇ-వేలం తేది & సమయం : 11-12-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : ఋణగ్రహీత & తనఖాదారు : 1) శ్రీ కూచిపూడి ప్రసాదరావు, తండ్రి : విజయబాబు, చిరునామా : డోర్ నెం. 11-76, నందివెలుగు, తెనాలి, కొత్తపేట, ఎ.పి. - 522306. **హామీదారు : శ్రీ కూచిపూడి ప్రసాదరావు,** తండ్రి : విజయబాబు, చిరునామా : డోర్ నెం. 11-76, నందివెలుగు, తెనాలి, కొత్తపేట, ఎ.పి. - 522306.

బకాయి మొత్తం : ది. 30-09-2025 నాటికి రూ. 56,53,649.83/- (అక్షరాలా యాభై ఆరు లక్షల యాభై మూడు వేల ఆరు వందల నలభై తొమ్మిది రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఆస్తి - 1 : గుంటూరు జిల్లా, మంగళగిరి, పెదవడ్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నెం. 277/సి3 వద్ద మొత్తం ఆస్తిలోని అవిభక్త వాటా 70 చ॥గ॥ల స్థలముతో పాటు అందలి నిర్మించిన రాయల్ రెసిడెన్సీ నందు ప్లింత్ ఏరియా 1486.25 చ॥అ॥ల విస్తీర్ణంతో రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్ఇ-1కి చెందిన రెసిడెన్షియల్ సెమీ ఫినిష్డ్ ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** 40.00 అ॥ పంచాయితీ రోడ్డు, **పడమర :** సంగా లక్ష్మీకాంతం గారి ఆస్తి, **ఉత్తరం :** మంగళగిరి ఆర్ & బి రోడ్డు, **దక్షిణం :** సంగా సాంబశివరావు గారి ఆస్తి, **సెమీ ఫినిష్డ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. ఎస్.ఇ.-1కి హద్దులు : తూర్పు :** ఖాళీ స్థలము, **దక్షిణం :** ఖాళీ స్థలము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఖాళీ స్థలము. కోఆర్డినేట్స్ : 16.412610, 80.604375, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 433/2020, తేది : 24-01-2020.

రిజర్వు ధర : రూ. 19,75,000/- ధరావత్తు : రూ. 1,97,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

తేది : 21-11-2025
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి,
అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

కెఎస్ లక్ష్మణరావు చేతులమీదుగా షీల్డ్ అందుకున్న విద్యార్థినులు

చెకుముకి రాష్ట్ర స్థాయి పోటీలకు మాచర్ల విద్యార్థినులు

ప్రజాశక్తి - దుర్గి

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన పల్నాడు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు పోటీలలో గవర్నమెంట్ స్కూలు విభాగంలో మాచర్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని జనవిజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి అధ్యక్షులు కేఎస్ లక్ష్మణ్ రావు పేర్కొన్నారు. ప్రథమ స్థానం కైవసం చేసుకొన్న మాచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులు డిసెంబర్ 21,22,23 తేదీలలో కాకినాడలో జరిగే రాష్ట్ర సంబరాల పోటీల్లో పాల్గొననున్నారు. హెచ్ఎం ఉషారాణి విద్యార్థినులను అభినందించారు. చిలకలూరిపేటలోని సాదినేని చౌదరయ్య కళాశాలలో జరిగిన ఈ పోటీలలో పల్నాడు జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు కెవి రమణ, కార్యదర్శి చలపతిరావు, ఉపాధ్యక్షులు జెవిఎస్. ప్రసాద్ ,సమతా విభాగం అధ్యక్షురాలు అయేషా, సబ్జెక్టు రిసోర్స్ పర్సన్ మహమ్మద్ రఫీ, బాజీలు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయండి

సిఐటియు ఆధ్వర్యంలో జీవో కాపీలు దహనం

ప్రజాశక్తి - వినుకొండ

జీఓకాపీలు దహనం చేస్తున్న 'సిటు' నాయకులు

కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాల రాసేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం పల్నాడు రోడ్డు ఆదిరెడ్డి హాస్పిటల్ ఎదురుగా జీవో కాపీలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. హనుమంత్ రెడ్డి, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి అంగల కుదురు ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో అనేక రకాల ఉత్పత్తికారులు, కార్మికుల పైన, దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతులపై నరేంద్ర మోడీ అనేక నల్ల చట్టాలను తెచ్చి వారి హక్కులను కలరాస్తున్నారని, కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 2019 వేతనాల కోడ్ అమ ల్లోకి వచ్చిన వెంటనే కార్మికులు నిరసనలు తెలిపారని అన్నారు. 2020లో కార్మికులు సాధారణ సమ్మె నిర్వహించి గళం వినిపిం చడం జరిగిందన్నారు. పరిశ్రమల సంబంధాలతో సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వత్తి భద్రత, ఆరోగ్యం పని పరిస్థితులపై కోడ్‌లను అమల్లోకి తీసుకువస్తే కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తూ నిరసనలు తెలిపారని వివరించారు. 29 కార్మిక చట్టాలను, నాలుగులేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమని వెంటనే రద్దు చేయాలని నినాదాలు చేశారు. కరీముల్లా, చాంద్‌బాష, బొంకూరి వెంకటేశ్వర్లు, నాసర్ బి, కోటమ్మ పాల్గొన్నారు.

వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు శ్రీసబిత

ప్రజాశక్తి-ఈపూరు

శ్రీ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థిని గమిడి శ్రీసబిత లేజర్ రన్ వరల్డ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల, సెక్రటరీ కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు తెలిపారు. బీహార్ రాష్ట్రంలో సెప్టెంబర్ 4న జరిగిన జాతీయ స్థాయి లేజర్ రన్ పోటీలలో ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించి వరల్డ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైందన్నారు. డిసెంబర్ 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు దక్షిణాఫ్రికాలో జరిగే వరల్డ్ ఛాంపియన్ షిప్ పోటీలలో శ్రీ సబిత పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు, అధ్యాపకులు అభినందించారు.

విద్యావ్యాప్తిని విస్మరించి ఆస్తుల హస్తగతానికి యత్నిస్తున్న

ఎఇఎల్‌సి కంబంధ హస్తాల నుండి బడిని విడిపించాలి

ప్రజాశక్తి - యడ్లపాడు

ఎంతో మందిని విద్యావంతులుగా తీర్చిదిద్ది వారి ఉన్నతికి కారణమైన మండల కేంద్రమైన యడ్లపాడులోని లూథరన్ హైస్కూల్ పరిరక్షణ కోసం స్థానికులు ఎడతెగని ప్రయత్నాలు చేస్తున్నారు. విద్యా సదుపాయాలు అతి పరి మితంగా ఉన్న 1952లో ఇక్కడ ఈ పాఠశాల ఏర్పాటైంది. చదువు విలువ తెలిసిన అనేక మంది స్థానికులు భూమి, భూరి విరాళాలతోపాటు రెక్కలు ముక్కలయ్యేలా చేసిన శ్రమ దానానికి ప్రతిరూపమే ఈ పాఠశాల. తమ ప్రాంతంలో విద్యావ్యాప్తికి మేముసైతం అంటూ కొందరు భూమిని, కొందరు డబ్బును దానంగా ఇస్తే ఈ వెసులు బాటు లేని వారు భవన నిర్మాణం, ఇతర పనుల్లో భాగస్వాములై పాఠ శాల స్థాపనలో తమవంతు పాత్ర పోషించారు. అప్పటి నుండి యడ్లపాడుతోపాటు చుట్టు పక్కల పలు గ్రామాల నుండి వేలాది మంది ఈ పాఠశాల లో తమ భవిష్యత్‌ను నిర్మించుకున్నారు.

అయితే విద్యాబోధన మరింత పకడ్బందీగా, నాణ్యంగా ఉండాలని భావించిన బాధ్యులు పాఠశాల నిర్వహణ బాధ్యతను 1956లో ఎఇఎల్‌సికి అప్పగిస్తూ లిఖిత పూర్వక ఒప్పందం చేసుకున్నారు. దీనిద్వారా ఉపాధ్యాయులు చాలినంత మంది వస్తారని, మరింత మంది విద్యార్థులకు ఉత్తమ విద్య అందుతుందని ఆశించారు. తొలినాళ్లలో ఇందు కనుగుణంగానే పాఠశాల నడిచినా అనంతరం పాఠశాల నిర్వహణ బాధ్యతలను ఎఇఎల్‌సి విస్మరించిందని, 20 ఏళ్ల నుండి ఈ తీరు మరీ నాసికట్టుగా తయారైందని స్థానిక బాధ్యులు గుర్తించారు. దీనికితోడు మారిన పరిస్థితుల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టాలని, శిథిలావస్థకు చేరిన పాఠశాలను అభివృద్ధి చేయాలని భావించారు. ఇందుకోసం పాఠశాల అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. 2011లో ఎఇఎల్‌సి సంస్థను సంప్రదించి పాఠశాలలో నెలకొన్న దుస్థితిని, మార్పు కోసం తమ ఆలోచనలను వివరించారు. అయితే వారి నుండి సరైన ప్రతి స్పందన రాలేదని వారు

- **ఇందుకు ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకోవాలి**
- **పాఠశాలకు పూర్వ వైభవం తెచ్చేలా అభివృద్ధి చేయాలి**
- **ఇందుకు మేమూ పాటుపడతాం : లూథరన్ హైస్కూల్ అభివృద్ధి కమిటీ**

ఇందుకు మేమూ పాటుపడతాం

విద్యావ్యాప్తిని మరచి ఆస్తుల హస్తగతానికి యత్నిస్తున్న ఎఇఎల్‌సి కంబంధ హస్తాల నుండి బడిని విడిపించాలి. ఇందుకు ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకోవాలి. పాఠశాలకు పూర్వ వైభవం తెచ్చేలా అభివృద్ధి చేయాలి.

- లూథరన్ హైస్కూల్ అభివృద్ధి కమిటీ

చెబుతున్నారు.

మరోవైపు పాఠశాల దుస్థితి ఏటికేడు నాసికట్టుగా తయారవుతూ వచ్చింది. ఒకప్పుడు విద్యార్థులతో కళకళలాడిన బడి నేడు విద్యార్థులే లేక వెలవెలబోతోంది. దీనిపై విద్యాశాఖాధికారులకు, జిల్లా ఉన్నతాధికారులకు పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఫిర్యాదుల ద్వారా విన్నవించారు. అధికారులు సైతం పాఠశాలను సందర్శించి కమిటీ చెప్పిన పరిస్థితులే నెలకొన్నట్లు నిర్ధారణకు వచ్చారు. పాఠశాలలో ఒక్క విద్యార్థికూడా చేరకపోవడంతో పాఠశాలను మూసేసి రికార్డుల స్వాధీనానికీ ఉత్తర్వులిచ్చారు. అయితే ఎఇఎల్‌సి సంస్థ ఆ ఉత్తర్వులనూ విస్మరించింది. రికార్డులను సరిగా అప్పగించకపోగా విద్యార్థులున్న సమాచారం ఇవ్వడంతో పాఠశాల విద్యాశాఖ ఆర్‌జెడి ఇటీవల పాఠశాలను మరోసారి తనిఖీ చేశారు. ఆరుగురు ఉపాధ్యాయులు ఉండగా నలుగురు విద్యార్థులు చేరినట్లు రికార్డుల్లో నమోదైంది. నిబంధనల ప్రకారం పాఠశాలను మూసేసి, ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తామని ఆ సందర్భంలో ఆర్‌జెడి ప్రకటిం చారు. రికార్డుల్లో ఉన్న నలుగురు విద్యార్థులూ ఎక్కడి వార నేది విచారణ చేస్తామని చెప్పారు. ఈ మేరకు మరుసటి రోజు మరోసారి ఉత్తర్వులిచ్చినా వాటినీ పాఠశాలలోని వారు తీసుకుపోవడంతో నోటీసు బోర్డులో అంటించాల్సి వచ్చింది.

వీటన్నింటి నేపథ్యంలో పాఠశాలను ఎఇఎల్‌సి కబంధ హస్తాల నుండి విడిపించాలని, తిరిగి విద్యాకేంద్రంగా అభివృద్ధి చేయాలని పాఠశాల అభివృద్ధి కమిటీ కృషిని మరింతగా కొనసాగిస్తోంది. అయితే విద్యావ్యాప్తిపైన కాకుండా పాఠశాల ఆస్తుల హస్తగతం కోసం ఎఇఎల్‌సి కన్నేసిందని, తమపైనే ఎరుదు దాడి చేస్తూ ఆరోపణలకు దిగిందని అభివృద్ధి కమిటీ చెబుతోంది. ఈ పరిస్థితులన్నింటినీ గ్రామస్తులకు వివరించేందుకు ఇటీవల పాఠశాల ఆవరణలోనే సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలనూ తెలుసు కుంది. ఈ సమావేశానికి గ్రామంలోని అన్ని ప్రాంతాల నుండి, అన్ని సామాజిక తరగతుల వారు హాజరయ్యారు. వీరంతా పాఠశాలను ఎఇఎల్‌సి కబంధహస్తాల నుండి విడిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పాఠశాలకు వనరులు, వసతులు సమకూర్చి విద్యాకేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

యడ్లపాడులో 1952లో విద్యాభివృద్ధి కోసం గ్రామస్తుల నిధులతో నిర్మించిన ఈ పాఠశాల మాలాంటి ఎంతో మందిని చదువుకునే అవకాశం కలిగింది. ఆనాడు కేవలం నిర్వహణ బాధ్యతలను ఎఇఎల్‌సికి అప్పగించారు. యాజమాన్యం సరిగా తన బాధ్యతలు నిర్వహించలేదు. భవిష్యత్‌లో విద్యా అవసరాల కోసం యాజమాన్యం బాధ్యతల నుండి తొలగించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

సాంబ శివరావు, పూర్వ విద్యార్థి, లింగారావు పాలెం.

పదేళ్ల నుండి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. సంస్థ పట్టించుకోలేదు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా నేడు ఈ పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

- మండెపూడి శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థి.

పాఠశాల నిర్మాణ దాతల ఆశయాలకు ఎఇఎల్‌సి సంస్థ తూట్లు పొడిచింది. 1956లో స్కూలుతోపాటు అప్పుడు నిధులు రూ.30వేలను అందించారు. తర్వాత భవనం, ప్రహరీ నిర్మాణానికి గ్రామస్తులు రూ.40లక్షలు నిధులు వెచ్చించి పాఠశాలను అభివృద్ధి చేశారు. యాజమాన్యం పట్టించుకోలేదు. ఇంకెంత మాత్రం సంస్థను బాధ్యతల్లో ఉంచ కూడదు. తొలగించాలి.

కాసు రామిరెడ్డి, రైతు, దాత, యడ్లపాడు

పాఠశాల అభివృద్ధి కోసం చర్చివారు పట్టించుకోనం దు నే 40లక్షల నిధులు తెచ్చి మరమ్మతులు చేయించాం. అయినప్పటికీ ఉపాధ్యాయులు కొరత కారణంగా పిల్లలు చేరడం లేదు. సంస్థ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించి ప్రభుత్వం శిక్షించి స్కూను అభివృద్ధి చేయాలి. **-కల్లూరి వెంకటరామయ్య, యడ్లపాడు**

మా పూర్వీకులు అనేక ఇబ్బందులున్నా పిల్లల భవిష్యత్ కోసం చందాలు వేసుకుని పాఠశాలను నిర్మించారు. అనేక సంవత్సరాల తర్వాత సంస్థ పట్టించుకోలేదు. ఈ ప్రాంతం లో పిల్లల కోసమైన ఇప్పుడు ప్రభుత్వం పట్టించుకోవాలి.

సి. వెంకాయమ్మరెడ్డి, దాతలవారసులు, యడ్లపాడు.

మా పూర్వీకులు పాఠశాల నిర్మాణానికి శ్రమదానం చేశారు. పెద్దలు అనే వ్యయప్రయాసలకోర్చి పాఠశాలను ఏర్పాటు చేయగా ఎఇఎల్‌సి సంస్థ తన నిర్లక్ష్యం వల్ల పిల్ల లెవరూ రాకుండా చేసింది. వారికి ఆస్తుల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్ మీద లేదు. ప్రభుత్వ ఉత్తర్వులను లెక్కచేయడం లేదు. అభివృద్ధి కమిటీ పూనుకోకపోతే ఇప్పటికే బడి భవనం శిథిలావస్థకు చేరేది.

- షేక్ మక్బూల్, యడ్లపాడు.

1952లో నిర్మించిన పాఠశాల కోసం గ్రామంలోని పెద్దలు ముందుకు రావడంతో పల్లెల నుండి మా పూర్వీకులు రోజుల తరబడి ఉచితంగా శ్రమదానం చేశారు. కానీ ఎఇ ఎల్‌సి సంస్థ అవినీతి, నాయకుల కారణంగా పాఠశాల మూతబడింది. ఈ రోజు పిల్లలు అసలు లేరు. కనుక ప్రభుత్వం ముందుకు వచ్చి పాఠశాలను నిర్వహించాలి.

- నేలటూరి జ్ఞానయ్య, యడ్లపాడు, కూలి.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని అన్నవరం గ్రామంలో రేపు (అనగా25) ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ టిడిపి నాయకులు పచ్చవ కోటేశ్వరరావు ఆదివారం తెలిపారు.తన తండ్రి మాజీ డిసి ప్రెసిడెంట్ మోహనరావు జ్ఞాపకార్థం కాటూరి మెడికల్ మెడికల్ కళాశాల సౌజన్యంతో ఈ వైద్య ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుండె, ఊపిరితిత్తులు, లివర్, కంటి వ్యాధులతో పాటు సాధారణ వ్యాధులైన జలుబు, దగ్గు, జ్వరం, బిపి, షుగర్ వంటి వ్యాధులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామన్నారు. అన్నవరం గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గెలుపొందిన విద్యార్థులతో జనవిజ్ఞాన వేదిక నాయకులు

సృజనను వెలికి తీసే చెకుముకి సంబరాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర వ్యాపితంగా నిర్వహిస్తున్న చెకుముకి సంబరాలలో భాగంగా ఆదివారం పట్టణంలోని సాధినేని చౌదరయ్య రెసిడెన్షియల్ పాఠశాలలో పల్నాడు జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కె. వి.రమణ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.యస్.లక్ష్మణ్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, సైన్స్ పట్ల ఆసక్తి కలిగిం చేందుకు ఈ సంబరాలు దోహదపడతాయన్నారు. జిల్లాల్లోని వివిధ మండలాలకు చెందిన 25 ప్రయివేటు గవర్నమెంట్ పాఠశాలల టీములు పాల్గొన్నాయి. టీంకు ముగ్గురు విద్యార్థుల వంతున 75 మంది, 50 మంది ఉపాధ్యాయులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ప్రయివేటు పాఠశాలల విభాగంలో ప్రథమస్థానం వినుకొండ గీతం పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం మాచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులు కైవసం చేసుకుని కాకినాడలో డిసెంబర్ 21, 22, 23 తేదీలలో జరిగే రాష్ట్ర సంబరాలకు ఎంపికయ్యారు. కాగా ప్రయివేటు పాఠశాలల విభాగంలో చిలకలూ రిపేటకు చెందిన చైతన్య లిటిల్స్ విద్యార్థులు గెలుపొందారు. రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జి బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. చలపతిరావ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించకుంటే హైకోర్టుకు

ప్రజాశక్తి -అచ్చంపేట

పెదకూరపాడు నియోజవర్గం పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం చెరుకుంపాలెం గ్రామం తాళ్లచెరువు రెవిన్యూలోని 321 సర్వే నెంబర్లు ఉన్న భూమికి డీకే పట్టా ఇచ్చారనీ, జిల్లా స్థాయి అధికారులను కలిసినా సమస్య పరిష్కారం కాలేదని డిసెంబర్ ఒకటో తేదీ లోపు సమస్య పరిష్కరించకపోతే కోర్టును ఆశ్రయిస్తామంటూ చెరుకుంపాలెం బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఈ విషయంపై రైతులు మాట్లాడుతూ ఆ భూమి అడవిని అనుకొని ఉండటం వల్ల కొన్ని రోజులు సాగు చేసుకోలేదనీ, ఇప్పుడు ఫారెస్ట్ వారు మాది అని చెప్పి సాగులోకి రానీకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. పలుసార్లు ఎమ్మార్వో, కలెక్టర్, ఆర్డిఓకి వినతి పత్రాలు ఇచ్చినా పట్టించు కోలేదని చెప్పారు. ప్రభుత్వ మాకు ఇచ్చిన భూమిలోకి వస్తే ఫారెస్ట్ అధికారులు కేసులు పెడతామని బెదిరిస్తున్నారనీ, హైకోర్టుకు వెళ్లి తమ భూములు దక్కించుకుంటామని చెబుతున్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న కార్మికులు, మాట్లాడుతున్న దయా రమాదేవి

కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను..

తిప్పి కొడతాం

- సిఐటియు జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి
- పట్టణంలో ఎర్రజెండాలతో భారీ కార్మిక ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు

జెండాను ఆవిష్కరిస్తున్న వి.వి.కె.సురేష్

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైకిరిని, ప్రజల్ని చైతన్యవంతం చేసి తిప్పికొడతామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయ రమాదేవి అన్నారు. సిఐటియు గుంటూరు జిల్లా 11 మహాసభ జిల్లా తాడేపల్లి మేక అమరారెడ్డి భవన్లో ఆదివారం ప్రారంభమైంది. బి.లక్ష్మణరావు, కె.శ్రీనివాస్, కె.రమణ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రజలందరికీ మేలు జరగాలంటే సోషలిజంలోనే సాధ్యమన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా వద్దతాకట్టు పెట్టారని విమర్శించారు. అదాని లాంటి పెట్టుబడిదారులకు సంపదనంతా దోచిపెట్టడమే మోడీ లక్ష్యంగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామనే హామీతో అధికారంలోకి వచ్చినవారు ఉద్యోగాలు ఇవ్వకపోగా నిరుద్యోగం పెంచారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా పెట్టుబడిదారులకు అమ్మేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 4 లేబర్ కోడ్లను తెచ్చి, పోరాడి సాధించుకున్న 29 చట్టాలను ఎత్తివేసారని, 8 గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానం తీసుకొచ్చారని, ఫ్యాక్టరీల్లో యూనియన్ పెట్టుకునే హక్కును కూడా కాలరాశారని విమర్శించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా దీనికి మద్దతిస్తోందని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం అబద్ధాలు ఆడుతున్నారని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం రూ,26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాసభల సందర్భంగా సిఐటియు జెండాను వివికె సురేష్ ఆవిష్కరించారు. అమరవీరుల స్తూపం వద్ద ప్రతినిధులందరూ నివాళు లర్పించారు. ప్రజానాట్య మండలి కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు. మహాసభ ప్రారంభ సందర్భంగా సిపిఎం మాజీ జాతీయ కార్యదర్శిసీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత మహాసభ నుండి ఎప్పటి దాకా మరణించిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, కె.ఉమామహేశ్వరరావు, నాయకులు వై.నేతాజీ, డి.లక్ష్మీనారాయణ, ఎన్.శివాజీ, వి.దుర్గారావు, బి.వెంకటేశ్వర్లు, ఎం.రవి, ఎస్ఎస్ చెంగయ్య, డి.భాగ్యరాజు, వై.బర్నబాస్, డి.వి.భాస్కర్ రెడ్డి, బాలాజీ, కె.లక్ష్మి, రేణుక, శశిరాణి పాల్గొన్నారు.

కార్మిక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు

మహాసభ సందర్భంగా ఆదివారం సాయంత్రం పట్టణంలో కార్మిక ప్రదర్శన చేశారు. స్థానిక బోసు బమ్మ సెంటర్ నుండి నెహ్రూ బమ్మ సెంటర్ వరకు సాగింది. వందలాదిమంది, ఎర్ర జెండాలు చేబుని మెయిన్ రోడ్‌లో కదం తొక్కుతూ ముందుకు సాగారు. 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రదర్శనకు ముందు తీన్మార్ డప్పుల దళం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నెహ్రూ బమ్మ సెంటర్లోని బహిరంగ సభ వేదిక వద్ద సింహాద్రి సుమ ఆధ్వర్యంలో బాలబాలికలు ప్రదర్శించిన కోలాటం ఆకర్షించింది. మూఢనమ్మకాలు వీడాలని నృత్య ప్రదర్శన చేశారు. తాడేపల్లి సుందరయ్య నగర్ బాలబాలికలు ప్రదర్శించిన నత్య రూపకాలు, ఆజాది, ఎర్ర జండా పాటలు జోష్ నింపాయి. ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు అలరించాయి.

సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తున్న బాలకలు

రోడ్డు దుస్థితి

అధ్వానంగా రోడ్డు..

ప్రజాశక్తి-తాడేపల్లి

రాజధాని ముఖద్వారంగా ఉన్న ఉండవల్లిలో పంచాయతీ కార్యాలయం సమీపంలో వెయ్యి గజాల రోడ్డు అధ్వానంగా తయారైంది. ఉండవల్లి సెంటర్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు, హిందూ శ్మశానం వాటిక నుండి పెనుమాక వరకు డబల్ నైన్ రోడ్డు వేశారు. ఈ మధ్యలో ఉన్న సుమారు వెయ్యి గజాల పొడవు గల రోడ్డు వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది. ఇక్కడ సింగిల్ లైన్ రోడ్డు మాత్రమే వేశారు. డబుల్ లైన్ రోడ్డు వేద్దామనుకున్నా వివిధ కారణాలతో ముందుకు కదల్లేదు. ఈ క్రమంలో వెయ్యి గజాల రోడ్డు దాటడానికి ఐదు నిమిషాల సమయం పడుతుంది. అమరావతికి విజయవాడ నుంచి వెళ్లాలంటే ఉన్న ప్రధాన మార్గంలో పరిస్థితి ఎలా ఉందో ఈ రోడ్డును చూస్తే అర్థమవుతుందని ప్రజలంటున్నారు. గుంతల్లో పడి లేస్తూ వాహనదారులు లబోదిబో మంటున్నారు. రాత్రి సమయాల్లో గుంతలు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయి.

త్రోబాల్ పోటీలకు ఎంపికైన కీడాకారులతో కమిటీ

త్రోబాల్ రాష్ట్ర జట్ల ఎంపిక

ప్రజాశక్తి - తెనాలి

రాష్ట్రస్థాయి మహిళల, పురుషుల త్రోబాల్ జట్ల ఎంపిక ప్రక్రియ ఆదివారం స్థానిక వివేకానంద సెంట్రల్ స్కూల్లో జరిగింది. ఎంపికైన జట్లు జనవరి 1, 2, 3 తేదీలలో మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి త్రోబాల్ పోటీల్లో పాల్గొనాల్సి ఉంది. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం, వివేక సెంట్రల్ స్కూల్, గుంటూరు జిల్లా త్రో బాల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఎంపిక ప్రక్రియకు 30 మంది మహిళలు, 25 మంది పురుషులు హాజరయ్యారు. ఎంపికైన జట్టును ఉద్దేశించి రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ మాట్లాడుతూ మన రాష్ట్రం నుండి ఎన్నికైన జట్టు మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు, రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మాంసం దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

తనిఖీ చేస్తున్న తూనికలు కొలతల అధికారులు

జిల్లాస్థాయి అధికారుల ఆదేశాలతో ఆదివారం మండల కేంద్రం దుగ్గిరాలలోని చికెన్, మటన్, ఫిష్ షాపులను తెనాలి తూనికలు కొలతల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో తూనికలలో అవకతవకలు ఉన్న ఎనిమిది మంది వ్యాపారస్తులపై కేసులు నమోదు చేసి పదివేల రూపాయలు జరిమానాలు విధించినట్లు ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ డి.శేషసాయి తెలిపారు. ఈ తనిఖీలలో టెక్నికల్ అసిస్టెంట్ రవి కిషోం, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి

జనవరి 23 తేదీన మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని ప్రతి ఏటా నిర్విస్తున్నట్లే ఈ ఏడాది కూడా మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్ విశేషాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు బోగి వినోద్ ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో టీడీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రతిభ గల క్రికెటర్లు వెలుగులోకి రావడానికి ఇలాంటి లీగ్‌లు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి మంగళగిరిలో పెద్ద ఎత్తున ప్రీమియర్ లీగ్ పోటీలను అద్భుతంగా నిర్వహిస్తామని తెలిపారు. లీగ్-4లో 120 టీమ్ లు పాల్గొంటారని చెప్పారు. ఆసక్తిగల క్రీడాకారులు నవంబర్ 30వ తేదీ లోపు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. మరెన్ని వివరాలకు 98664 83147, 6303097355 నెంబర్లకు కాల్ చేసి టోర్నమెంట్ కు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని యువకులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. ఎంట్రీ ఫీజు లేదన్నారు. మొత్తం 15 మంది ఆధార్ కార్డు జీరాక్స్, ఓటర్ కార్డు జిరాక్స్, లేటెస్ట్ ఫోటోను మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయములో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని వెంకటరావు, దాసరి కఅష్ణ, కేసంనేని శ్రీ అనిత, జవ్వాది కిరణ్ చందు, ఆరుద్ర భూలక్ష్మి, బత్తుల హరిదాసు, ఎండీ ఇబ్రహీం, తాడిబోయిన భాస్కర్, మంచికలపూడి వైష్ణవి, గాజుల శ్రీనివాసరావు, వల్లభనేని భార్గవ్, అందె మురళీ, గుత్త కిషోర్, తాడిబోయిన మహేష్, కొప్పుల మధుబాబు, మన్నం అశోక్, షేక్ ఖాసీం బాబు, దేవరకొండ మహేష్, ఈపూరి జయకృష్ణ, వంగర హనుమాన్, నన్నపనేని ఉదయ్, గోలి సాయి కిరణ్, మన్యం రవి, కిరణ్ మున్నా, కోలంటి అశోక్, షేక్ నాగూర్ వలి, దాసరి హరి కృష్ణ, దాసరి సునీల్, తోట గౌరీ శంకర్, కర్రి రమేష్, పిన్నిబోయిన నరేంద్ర, షేక్ ఆరిఫ్, జాలాది సందీప్, గుడివాడ రాజేష్, గంటా దుర్గా ప్రసాద్, అబ్దుల్లా ఖాన్, బర్రా శ్రీకాంత్, మర్రి ఏసుబాబు, కుశ్వంత్, దావులూరి అనిల్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

బట్రాజు కార్పొరేషన్ చైర్మన్‌గా సరికొండ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

లోకేష్‌ను కలిసిన సరికొండ

రాష్ట్ర బట్రాజు వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్‌కార్పొరేషన్ చైర్మన్‌గా సత్తెనపల్లికి చెందిన సరికొండ వెంకటేశ్వరరాజు (మార్కెట్ రాజు) నియమితులయ్యారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేశారు. వెంకటేశ్వర రాజు గతంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా, తెలుగు యువత జిల్లా కార్యదర్శిగా, క్లస్టర్ ఇన్చార్జిగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నార లోకేష్‌ను వెంకటేశ్వరరాజు కలిశారు.

రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రంలో రూ.60 లక్షలతో నిర్మిం చిన నూతన సీసీరోడ్లు, డ్రైన్లు, రూ.44 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని,రూ.2.23 కోట్లతో చేపట్టిన లింగారావు పాలెం-యడ్లపాడు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, మైదవోలు గ్రామ మంచినీటి చెరువులో రూ.15లక్షలతో ఏర్పాటు చేసిన గ్రావిటీ పైప్‌లైన్‌ను ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యడ్లపాడు మండల కేంద్రానికి అన్ని గ్రామాలను అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. బోయపాలెం - చెంగిజ్ ఖాన్ పేట మధ్య ఇప్పటికే రోడ్డు పూర్తైందని, యడ్లపాడు-ఉన్నవ మధ్య రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీ ముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, మద్దూరి వీరారెడ్డి, జిల్లా కార్య దర్శి పోపురి వెంకయ్య, కుర్రా రత్తయ్య, కందిమల్ల రఘు రామారావు, మద్దినేని సుబ్బారావు, ముద్దన నాగేశ్వరరావు, రామారావు, వేంకటరత్తయ్య, పోపురి రాఘవయ్య, నక్కాపోతు రాజు, నక్కా కోటేశ్వరరావు, తోకల రాజేష్, సాధినేని సుధీర్, మురకుట్ల శ్రీధర్ కుమార్, కనపర్తి లక్ష్మీ ప్రసాద్, కక్కెర నాగే శ్వరరావు, కట్టా శ్రీహరి రావు, ఎమ్మార్వో విజయ శ్రీ, ఎంపీడీవో హేమలత పాల్గొన్నారు.

లింగయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

బంగా లింగయ్యకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - దుర్గి

దుర్గి మండలం, ఆత్మకూరు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు బంగా లింగయ్య అనారోగ్యంతో స్థానిక రవితేజ హాస్పటల్ చికిత్స పొందుతున్నారని తెలుసుకుని ఆయనను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరామర్శించారు. ఆదివారం స్థానిక రింగ్ రోడ్డులో ఉన్న ఆసుపత్రికి వెళ్లి అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని లింగయ్యకు జూలకంటి సూచించారు. ఆయన వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పిజిఆర్ఎస్‌కి వెళ్లినా పరిష్కారం కాని అర్జీలు

పిజిఆర్ఎస్‌లో ఇచ్చిన అర్జీలను పరిష్కరించకుండానే ముగిస్తున్న వైనం

నెలల తరబడి కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న అర్జీదారులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పేద, మధ్యతరగతి కుటుంబాలలో కుటుంబ, ఆర్థిక, ఆస్తి తదితర అంశాలలో అపరిస్కృతంగా ఉన్న న్యాయపరమైన సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాలలోని కలెక్టర్, ఎస్పీ కార్యాలయల్లో అన్ని హోదాల అధికారులని అందుబాటులో ఉంచి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని పరిష్కారం కావటం లేదని ఫిర్యాదుదారులు వాపోతున్నారు. తమకు న్యాయం లభిస్తుందని ఎంతో ఆశతో ఆయా కార్యాలయాలకు పోటెత్తుతున్న అర్జీదారులకు చివరకు మిగిలేది నిరాశే. కలెక్టర్, ఎస్పితో పాటు మండల డివిజన్ స్థాయిల్లో నిర్వహిస్తున్న పిజిఆర్స్‌లో ఆర్జీలు పరిష్కరించకుండానే పరిష్కరించినట్లు చూపుతున్నారు. దాంతో అర్జీదారులు మళ్ళీ అదే సమస్యతో, అదే విషయాన్ని తిరిగి ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేస్తున్నారు. దాంతో దాదాపు ఆర్జీలు పరిషారం కాకుండానే తిరిగి ప్రారంభమవుతున్నాయి. గత అక్టోబరులో 149 అర్జీలను కలెక్టర్, జాయిట్ కలెక్టర్, రెవిన్యూ అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాస్తవంగా 15 రోజుల్లో అర్జీదారుల సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. ఆయా ప్రాంతల అధికారులేమో దిగువ తరగతి వారికి ఏదో తూతూ మంత్రంగా విచారణ చేస్తూ ముగిం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. మరి కొన్ని పలుకుబడికి లొంగి విచారణ లేకుండానే ఏదో ఒకటి రాసి ముగించా మంటూ వారి సెల్ ఫోన్లకు మెసేజులు పెడుతున్నారు. దీంతో అర్జీదారులకు ఎవరికి చెప్పాలో తెలియక అయోమ యంలో ఉండిపోతున్నారు. ఉదాహరణ చిలకలూరిపేట పట్టణంలో రాగన్నపాలెంకు చెందిన 74ఏళ్ల మాసులూరి నాగ మల్లేశ్వర రావు అక్టోబర్ 4వ తేదీన 'నా స్థలాన్ని రాత్రికి రాత్రే ఆక్రమించుకుని ప్రొక్లెయిన్‌తో మట్టిని తవ్వి అమ్ము కుంటున్నారని, అదే మంటే ప్రొక్లెయిమ్ కిందకి నెట్టి చంపబోయారు' అని స్థానిక అధికారులకు చెప్పినా స్పందన లేక ఈ విషయమై అదేనెల 6వ తేదీన కలెక్టర్‌ను, ఆ తర్వాత కొన్ని రోజులకు ఎస్పిని కలసి సమస్యను విన్నవించామన్నారు. ఈ విషయమై కలెక్టర్ పట్టణ ప్రణాళికా విభాగానికి, ఎస్పి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు పంపినట్లు తెలిపారు. స్థానిక అధికారులు సమస్యను పరిష్కరించకుండానే పరిష్కరించినట్లు ఉన్నతాధికారులకు, మీఅర్జీ పరిష్కరించబడిందని తనకు మెసేజ్ వచ్చిందని వాపోయారు. మళ్ళీ అదే సమస్యతో అధికారులను కలసి విన్నవించుకోవాలనుకుంటున్నట్లు తెలిపారు.

శ్రీశైలానికి కొత్త బస్సు, నరసరావుపేటకు ఎక్స్‌ప్రెస్ సర్వీస్

ఆదేశాలు జారీ చేసిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి

ప్రజాశక్తి - దుర్గి

ప్రయాణికులతో మాట్లాడుతున్న సురేష్ రెడ్డి

మాచర్ల-శ్రీశైలం రూటులో నడుస్తున్న పాత బస్సును మార్చి కొత్త బస్సు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కేంద్రం నరసరావుపేటకు ఎక్స్‌ప్రెస్ బస్సు సౌకర్యం వెంటనే ప్రారంభించాలని ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి స్థానిక ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం ఆయన మాచర్లలో పర్యటించారు. ముందుగా ఆర్టీసీ గ్యారేజ్‌ను పరిశీలించిన చైర్మన్, బస్సుల రోడ్‌వర్తినెస్, మెయింటెనెన్స్‌పై పలు సూచనలు చేశారు. అనంతరం మాచర్ల బస్ స్టేషన్‌కి చేరుకొని ప్రయాణికులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ అందిస్తున్న ఫ్రీ బస్సు సర్వీసు అనంతరం రద్దీ పెరగడంతో బస్సుల్లో సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. బస్టాండ్ పరిశుభ్రత లోపాలను గమనించిన ఆయన, కాంట్రాక్టర్‌ను పిలిపించి తీవ్రంగా హెచ్చరించారు. పారిశుధ్య సిబ్బందికి పిఫ్ సదుపాయం అందించకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్గో సిబ్బందితో సమావేశమై కస్టమర్లకు మర్యాదపూర్వక సేవలు అందించాలని, వచ్చినవారికి కూర్చునే సౌకర్యం తప్పని సరిగా కల్పించా లని ఆదేశించారు. బస్ స్టేషన్‌కు పెయింటింగ్ పనులకు ఈ నెలలో టెండర్లు పిలుస్తున్నట్లు తెలిపారు. తదుపరి డ్రైవర్లు, కండక్టర్లతో సమావేశమై వారి సమస్యలను విని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. చైర్మన్ సురేష్ రెడ్డిని స్థానిక బిజెపి నాయకులు శాలువాలతో సన్మానించారు. పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, సీనియర్ నేతలు కూనిశెట్టి వెంకటేశ్వరులు, బొగ్గవరపు మస్తాన్రావు, పోకూరి కాశీపతి, ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్, ఉపాధ్యక్షులు మారం వంశీ, శివకోటయ్య, రెంటచింతల మండల అధ్యక్షుడు బోయనాగిరెడ్డి, వెల్దుర్తి మండల అధ్యక్షుడు పీట్ల లక్ష్మణ్, నీరజ్, గణేష్, ఆర్టీసీ అధికారులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఇసిలో ఎన్‌సిసి క్రీడా పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

77వ ఎన్‌సిసి డే సందర్భంగా 05 కంపెనీ ఎన్‌సిసి నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్ (ఎన్ఈసి) ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌సిసి కాడేట్స్‌కు ఆటలపోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఏఎన్‌ఓ లెఫ్‌నెంట్ ఎం.రాజేష్ బాబు అధ్యక్షత వహించిన ఈ పోటీలను కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. పోటీలలో 108ఎన్‌సిసి కాడేట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలుర విభాగంలో క్రికెట్ వాలీ బాల్, బాలికల విభాగంలో మ్యూజికల్ చైర్, టగ్‌ఆఫ్ వార్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజయం సాధించిన విజేతలకు ఈనెల 25న జరగబోయే ఎన్‌సిసి డే వేడుకల్లో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఎం.రాజేష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అసోసియేట్ అధికారులు, ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్స్, కళాశాల యాజమాన్యం కాడేట్స్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ గ్రామసభలు

ప్రజాశక్తి-ఈపూరు

సామాజిక తనిఖీలలో భాగంగా మండలం లోని 18 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్పి బత్తుల ఆవులయ్య ఆదివారం తెలిపారు. డిఆర్పీలు కె విజయ్ కుమార్,ఎం వెంకటేశ్వరరావు,డి మర్రెడ్డి పర్యవేక్షణలో గ్రామసభలు జరుగుతాయన్నారు. ఈనెల 25న కొండ్రముట్ల, ఈపూరు, ఊడిజర్ల గ్రామాలలో, 29న చిట్టాపురం, అగ్ని గుండాల,బొగ్గరం, డిసెంబర్ 2న భద్రుపాలెం, 4న వనికుంట, ఉప్పరపాలెం, 6న ఇనిమెళ్ళ, 8న గుండేపల్లి, 9నగోపువారిపాలెం, 11న కొండాయ పాలెం, 12న ముప్పాళ్ళ, 13న అంగలూరు, 16న బొమ్మరాజుపల్లి, కొచ్చర్ల, బోడెపుడివారిపాలెం గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయన్నారు. 18వతేదీన ఎంపిడిఓ కార్యాలయం వద్ద ప్రజా వేదిక నిర్వహిస్తామని ఎస్ఆర్పి తెలిపారు.

గీతమ్స్‌లో నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్- 2025

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక సిద్ధార్థ నగర్‌లోని గీతమ్స్ హైస్కూల్‌లో నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్-2025 ఆదివారం నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి, ప్రిన్సిపల్ ఎం.కృష్ణవేణి తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎంఈఓ సయ్యద్ జఫ్రుల్లా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గీతమ్స్ హైస్కూల్లో ఉచితంగా జవహర్ నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోనే కాక ఇతర ప్రాంతాల నుంచి వచ్చి విద్యార్థులు ఈ మోడల్ టెస్టు రాయటం సంతోషకరమన్నారు. ప్రతిభా పరీక్షలు రాయటం ద్వారా విద్యార్థులలో ఆత్మస్థైర్యంతో పాటు మేధోశక్తి పెంపొందుతుందని అన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యా ర్థులకు మొదటి బహుమతి రూ.2వేలు, రెండవ బహుమతి రూ.15వందలు మూడవ బహుహుతి రూ.వెయ్యి అందజేశారు. రవీంద్ర సుభాని,ప్రిన్సిపల్‌ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపూరి గోపాలరావు

మానవాళి సమస్యలకు సోషలిజంలోనే పరిష్కారం : సిపిఎం

ప్రజాశక్తి - వినుకొండ

మానవాళి సమస్యలకు పరిష్కార మార్గం సోషలిజం ద్వారానే సాధ్యపడుతుందని సిపిఎం పలనాడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు అన్నారు. "అక్టోబర్ విప్లవం- సోషలిజం విశిష్టత" అంశంపై ఆదివారం పుతుంబాక వెంకటపతి భవన్ లో కంతేటి శివరామకష్ణ అధ్యక్షతన సిపిఎం సభ్యులు, సానుభూతి పరులతో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ ప్రతి మనిషికి వైద్యం విద్య, కూడు గూడు సోషలిజం ద్వారానే లభిస్తాయని తెలిపారు. రైతులు, రైతు కూలీలు కార్మికులు ప్రజలు వారి హక్కులను కాపాడేందుకు సిపిఎం ముందుంటుందని అన్నారు. ప్రపంచాన్ని కబళించాలని చూసిన హిట్లర్కు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వంలో రష్యా మట్టికరిపించి ప్రజాస్వామ్య హక్కులను కాపాడింది అన్నారు. చైనా, క్యూబా, ఉత్తరకొరియా లాంటి దేశాల్లో ఎర్రజెండా పరిపాలనతో ప్రజలు అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ మానవాళి భవిష్యత్తును మరింత అగాతంలోకి తోసివేస్తుందని కావున ప్రజలందరూ ఐక్యంగా నిలిచి సోషలిస్టు వ్యవస్థ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వరరావు, శాఖ కార్యదర్శులు రంజాన్ బి, తిరుమల లక్ష్మి, పెనుమాల వెంకటేశ్వర్లు, పప్పూరి వెంకటప్పయ్య, సురేష్ రాజా, చాంద్ భాషా పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట స్థలాన్ని శభ్రపరుస్తున్న సభ్యులు

పరిసరాలను పరిశభ్రంగా ఉంచండి

ప్రజాశక్తి - దుర్గి

తాము నివసించే ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మాచర్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న స్థలం దుర్గంధ భరితంగా ఉండటాన్ని గమనించిన పట్టణ సిఐ వెంకటరమణ మెట్టు గోవిందరెడ్డిని పిలిపించి ఈ ఏరియాను పార్కు లాగా తయారు చేయాలని సూచించారు. స్పందించిన గోవింద్ రెడ్డి ఆ స్థలమంతాశుభ్రం చేయించారు. మొక్కలు నాటి చుట్టూ ఫెన్సింగ్ వేసి పెయింట్ వేయించారు. స్వచ్ఛంధ్రా, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎవరైనా స్వచ్ఛందంగా పాల్గొన్న తలచిన వారు 9440006813,9346162835లను సంప్రదించాలని గోవిందరెడ్డి సూచించారు. పి.హరిబాబు, ఏ. రాజేశ్వరి, గుంటూరు ప్రభావతి, మంగిరెడ్డి, సాల్మన్‌ఖాన్‌పాల్గొన్నారు.

నేడు శిరిగిపాడులో రైతన్న మీ కోసం

ప్రజాశక్తి - వెల్దుర్తి

రైతును రాజు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకుమండల పరధిలోని శిరిగిరిపాడు గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆదివారం ఓ ప్రకటన వెలువడింది. సోమవారం ఉదయం 8.30 నిమిషాలకు శిరిగిరిపాడు ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు,అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రకటనలో తెలిపారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేటలోని షిరిడి సాయి దేవాలయం ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నిర్వాహకులు తిమ్మిశెట్టి రాంబాబు మాట్లాడుతూ షిరిడి సాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా వందమంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ శరత్‌చంద్ర

ఇగ్నో విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజీలో ఇందిరాగాంధీ జాతయ సార్వత్రిక విశ్వవిద్యాలయం అందిస్తున్న కోర్సుల గురించి జులై సెషన్‌లో చేరిన వారికి ఆదివారం ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఇగ్నో రీజనల్ డైరెక్టర్ డాక్టర్ పి.శరత్‌చంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇగ్నో ఇతర యూనివర్సిటీలకు భిన్నంగా, వివిధ వర్గాల వారికి అవసరమైన కోర్సులను అందిస్తుందని, అవి పూర్తి చేయటం ద్వారా ఉద్యోగ సముపార్జనలో ప్రస్తుతం ఉన్న పోటీని తట్టుకోవటానికి వీలవుతుందన్నారు. టిజెపిఎస్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్.కామేశ్వరశాస్త్రి, కెఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్.నారాయణ, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.వి.చంద్రశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కౌన్సిలర్స్, స్టడీ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ పవన్‌కుమార్

జీవన శైలిలో మార్పులతో ఆరోగ్యం

ప్రజాశక్తి-గుంటూరు

జీవనశైలిని మార్చుకొని ఆరోగ్యంగా జీవిస్తే హాస్పిటల్స్, డాక్టర్లతో పనిలేదని న్యూరాలజిస్ట్ డాక్టర్ చెరుకూరి పవన్‌కుమార్ అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆరోగ్య సభలో డాక్టర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ అనారోగ్యం వచ్చాక హాస్పిటల్‌కు వెళ్లటం కంటే రాకుండా చూసుకోవటమే మేలన్నారు. సాధారణంగా ప్రతి ఒక్కరు శ్వాసకోశ సంబంధిత వ్యాధులను రాకుండా చేసే నీమోపోకల్ వ్యాక్సిన్‌ను జీవితంలో ఒకసారి, సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఇన్‌ఫ్లూఎంజా వ్యాక్సిన్‌ను ప్రతి సంవత్సరం జూన్, జులై నెలలో తీసుకొనడం ద్వారా ముఖ్యంగా పెద్ద వయసు వారు చాలా అనారోగ్య సమస్యల నుండి బయటపడవచ్చున్నారు. స్త్రీలలో గర్భాశయక్యాన్సర్ రాకుండా 9 నుండి 25 సంవత్సరాల మధ్యలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ చేయించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పెద్ద వయసు వారిలో తల తిరగడం లాంటి సమస్యలు సాధారణంగా ఉంటాయి కాబట్టి వారు మంచం మీద నుండి లేచిన వెంటనే నడవకుండా కొంతసేపు కూర్చుంటే మంచిదన్నారు. వయసుతోపాటు ఎముకలు బలహీన పడటం సాధారణంగా జరిగే ప్రక్రియ అని కొంత వయసు దాటాక చిన్నచిన్న కారణాలకు కూడా ఎముకలు విరిగే ప్రమాదం ఉంటుందని, డాక్టర్ సలహా మేరకు క్యాల్షియం మాత్రలను వినియోగిస్తూ, కాల్షియం ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. కాల్షియం మన శరీరానికి అందాలంటే విటమిన్ డి3 రక్తపరీక్ష చాలా ముఖ్యమని, దీనికి మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కాళ్లకు చేతులకు వచ్చే తిమ్మిర్లు, మంటలు గురించి వివరిస్తూ సాధారణంగా మధుమేహం ఎక్కువ కాలం నుంచి ఉన్నవారిలో, బి12 లోపం ఉన్నవారిలో ఈ సమస్యలుం టాయన్నారు. మధుమేహాన్ని ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాలన్నారు, హార్ట్ ఎటాక్ గురించి మాట్లాడుతూ బొడ్డుకు పైభాగంలో నొప్పి అనిపించినా, చాతిలో నొప్పి అనిపించినా, చాతి పట్టేసినట్లుగా, బరువుగా అనిపిస్తే అది గ్యాస్ నొప్పి అని అపోహ పడక వెంటనే దగ్గరలో ఉన్న హాస్పటల్‌కి వెళ్లి ఈసీజీ తీయించుకోవాలని సూచించారు. బ్రెయిన్ స్ట్రోక్ గురించి మాట్లాడుతూ ఉన్నట్లుండి చేతులకు, కాళ్లకు తిమ్మిర్లు వచ్చినా, మాట తడబడినా, మూతి వంకర బోయినా వెంటనే దగ్గరలో ఉన్న న్యూరాలజిస్టును సంప్రదించాలన్నారు. ఫ్రోజన్ షోల్డర్ గురించి వివరిస్తూ సాధారణంగా ఈ సమస్య షుగర్ వ్యాధి ఉన్నవారిలో వస్తుందని, వెంటనే డాక్టను లేదా ఫిజియోథెరపిస్టును సంప్రదించాలన్నారు. టివి సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, కార్యక్రమంలో అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, విశ్రాంత ఇంజనీర్ ఘన శ్యామాచార్యులు, విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ ప్రసాదరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో పేదలకు ఆహారం పంపిణీ చేస్తున్న విద్యార్థులు, తెనాలిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎన్‌సిసి విద్యార్థులు

ఎన్‌సిసితో విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం

ప్రజాశక్తి - పొన్నూరు

ఎన్‌సిసితో విద్యార్థులలో క్రమశిక్షణ, ఐక్యత, సేవాభావం పెంపొందుతన్న సెయింట్ కళాశాల డైర్టర్ పి.డి.థామస్ తెలిపారు. స్థానిక పాఠశాలలో ఎన్‌సిసి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం ద్వారా మా కేడెట్ల క్రమశిక్షణ, ఐక్యత, సేవాభావం అద్భుతంగా ప్రతిబింబించాయి. పాఠశాల ఎన్‌సిసి ట్రూప్‌లోని అందరూ చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది నావల్ వింగ్ కేడెట్ అటువంటి టీనా, థామస్ మేడమ్, ఎన్‌సిసి-సి సర్టిఫికేషన్ పూర్తి చేసుకొని పాఠశాల గర్వకారణంగా నిలిచారు. ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా, శ్రద్ధతో సమన్వయపరచిన ఎన్‌సిసి ఆఫీసర్ అర్జునరావు నాయకత్వం విశేషం. ఎన్‌సిసి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం పొన్నూరు. ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్లు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి డే వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల హెచ్‌ఎం కె.భారతి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులతో కలసి తొలుత ఎన్సిసి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లా డుతూ విద్యార్థులలో సేవాభావం, దేశభక్తి నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎన్‌సిసి కృషి ప్రశంసనీ యమన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో కూడిన లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతో దోహదపడు తుందని పాఠశాల అధికారి కొడాలి గోవర్ధన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక పిఎఎస్ కళాశాలలో ఎన్‌సిసి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. కళాశాల ఎన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్ డా.పి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వీర రాఘవయ్య మాట్లాడుతూ ఎన్‌సిసి క్యాడెట్స్ యూనిటీ, డిసిప్లెయిన్, ధైర్యం, లీడర్షిప్, దేశభక్తికి కట్టుబడి ఉండి తమ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చూచించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌సిపి క్యాడెట్స్‌ని కళాశాల పాలక వర్గ సభ్యులు అభినందించారు.

పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎన్‌సిసి క్యాడెట్లు

ప్రజాశక్తి - చేబ్రోలు

సమాజం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుచరిత అన్నారు. చేబ్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులుతో జాతీయ సేవా పథకం (నేషనల్ సర్వీసెస్ స్కీమ్) 2025-26 సంవత్సరానికి ఎన్ ఎస్ ఎస్ నోడల్ అధికారి సుధీర్ కుమార్, కోఆర్డినేటర్ కె.సుధాకర్ పర్యవేక్షణలో ప్రత్యేక సేవా శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సుచరిత మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల తమ బాధ్యతను తెలుసుకునేందుకు జాతీయ సేవా పథకం లాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ క్యాంపెయిన్ శనివారం వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు కె.సందేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

షెడ్‌ను కూల్చినవారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - తాడికొండ

అనుమతి లేకుండా తన రేకుల షెడ్డును రియల్ ఎస్టేట్ వ్యాపారులైన యర్రంశెట్టి రవి,అద్దంకి శ్రీకృష్ణ యాదవ్, ఈడే మురళీకృష్ణ కూల్చి వేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని రిటైర్డ్ ఎఎస్ఐ తోడేటి పోలరాజు కోరారు. తాడికొండ అడ్డరోడ్డు వద్ద ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పోలరాజు మాట్లాడుతూ తాను పోలీసు శాఖలో 35 సంవత్సరాలు పని చేశానని పదవీ విరమణ అనంతరం సేవా కార్యక్రమాలు చేయాలనే ఆలోచనతో స్థానిక అడ్డరోడ్డు సెంటర్‌లోని పున్నమ్మ చెరువుకు సమీపంలో ఆర్అండ్బి స్థలంలో మదర్ థెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ పేరుతో చిన్న కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని కంప్యూటర్, కుట్టు ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసుకున్నానని తెలిపారు. 2017లో స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ తన సేవా సంస్థను లాంఛనంగా ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాను లేని సమయంలో తన ట్రైనింగ్ సెంటర్‌ను కూల్చివేశారని, అదేమని ప్రశ్నిస్తే తనను కులం పేరుతో దూషణ చేశారని తెలిపారు. సంబంధిత వారిపై ప్రభుత్వ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేశానని అయినా అధికారులు సరిగ్గా స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ శాఖలో సుదీర్ఘంగా పనిచేసిన తనకే న్యాయం దూషించిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న రిటైర్డ్ ఎఎస్ఐ పోలరాజు

బాలికల వసతి గృహానికి ఆర్వో ప్యూరిఫైయర్ బహూకరణ

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన సిరి సేవా సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతి గృహానికి ఆర్ఓ ప్యూరిఫైయర్ బహూకరించారు. స్థానిక జెఎంజె కళాశాల వద్ద కళాశాల బాలికల వసతి గృహంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు జె.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దాదాపు రూ. లక్ష విలువైన వాటర్ ఆర్వో ప్యూరిఫైయర్, సీలింగ్ ఫ్యాన్లు బహూక రించిన ట్రస్ట్ బృందాన్ని ఆయన అభినందించారు. పదేళ్ల నుంచి ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి నట్లు చెప్పారు. విద్యార్థులకు పేస్టులు, సబ్బులు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో సహాయ బీసీ సంక్షేమ అధికారి వి.భిక్షాలు, హాస్టల్ వార్డెన్ గడ్డం సరోజిని, ఆర్.నాగరమేష్, జె.శివరామకృష్ణ, ఎన్.ప్రశాంత్, జి.ప్రతాపరెడ్డి, బి.పవన్‌కుమార్, జె.రాహుల్, జి.చెన్న కేశవులు, అద్దంకి అమరేశ్వరరావు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు, సబ్బులు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

నినాదాలు చేస్తున్న కార్మికులు

నష్టపరిహారం కోసం 355 రోజులుగా కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 355వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకుడు కే స్టీవెన్, షైక్ సుభాని,ఎం సాంబశివరావు, తుపాకుల నాగేశ్వరావు, వై.సాంబశివరావు ప్రారంభించారు. దీక్షల్లో మహిళలు ఎం.శారద, బి.నవనీతం, డి.రమణమ్మ, వి.రిబ్కా, వేముల లక్ష్మి కూర్చున్నారు. కార్యక్రమంలో జి.అన్నమ్మ, కె.హగ్గయ్య, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు

అథ్లెటిక్స్ టీం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎన్ ఎస్ ఆర్ అథ్లెటిక్స్ టీం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ జోనల్ కార్యాలయంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. క్యాంపులో భాగంగా, ఉచిత స్కిన్, హెయిర్ అనాలసిస్ వైద్య శిబిరం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల వైద్య పరీక్షలు రోగులకు నిర్వహించారు. కార్యక్రమానికి తాడేపల్లి టౌన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి దారదాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మైనారిటీ నియోజకవర్గ సభ్యులు షేక్ మస్తాన్ వలి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ర్యాలీలో పాల్గొన్న తపాలా సిబ్బంది

స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-మంగళగిరి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మంగళగిరి ప్రధాన తపాలా కార్యాలయ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాపాల శాఖ మంగళగిరి సబ్ డివిజన్ అధికారి ఆర్.రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించటమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు. ర్యాలీ మంగళగిరి తపాలా శాఖ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్‌మాస్టర్ కుర్రా శ్రీనివాసరావు, భీమిడి రామకృష్ణ, తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక కొల్లా వెంకయ్య గ్రంథాలయంలో మంగళవారం నుండి ఉచిత కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయం నిర్వాహకులు డాక్టర్ కొల్లా రాజమోహన్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేర్చుకోవడానికి ఆసక్తిగల యువతీ, యువకులు గ్రంథాలయం అధికారిని సంప్రదించాలని కోరారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

వ్యాక్సినేషన్‌పై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - తాడికొండ

వ్యాక్సినేషన్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మోతడక చలపతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వెంకటరామారావు అన్నారు. జాతీయ ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ వ్యాధుల నివారణకు ఇప్పటికీ అత్యంత ప్రభావవంతమైన మార్గం టీకాలే అని విద్యార్థులకు సూచించారు. ప్రజారోగ్యాన్ని కాపాడడంలో ఫార్మసిస్ట్ పాత్ర ఎంతో ముఖ్యమని,వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మరింత అవగాహనతో ముందుకు సాగాలని ఆయన కోరారు.అనంతరం కాలేజ్ నిర్వహణ ఆధ్వర్యంలో విద్యార్థులకు శారీరక చురుకుదనం, సఅజనాత్మకత మరియు వృత్తిపరమైన అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల కోసం ఎలక్యూషన్, రన్నింగ్ రేసులు, ఈ-పోస్టర్ ప్రజెంటేషన్, కబ్బడి, వాలీబాల్, క్రికెట్, రంగోలి వంటి విభిన్న పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన పల్నాటి వీరారాధన ఉత్సవాలు

ప్రజాశక్తి - కారంపూడి

పల్నాటి ఉత్సవాలలో చివరిరోజు కల్లిపాడు కార్యక్రమంలో లంకన్న ఒరుగు కార్యక్రమం జరుగుతుంది. వీరుల దేవాలయం ప్రాంగణంలో లంకన్న ఒరుగు కార్యక్రమం ఎంతో రసవత్తరంగా జరుగుతుంది. కల్లిపాడు రోజు ఉదయాన్నే పూజారులు, ఆచారులు లంకన్నను ప్రాణం లేని వ్యక్తిగా ఒకరిని తయారు చేసి ఆలయం ప్రాంగణంలోని లంకన్న ఒరుగు స్థలంలో ఒక చోట పడుకోపెట్టి విద్యావంతులు, ఆచరవంతులు లంకన్న ఒరుగు కథ చెబుతారు . ముందుగా గ్రామోత్సవం నిర్వహించి అంకాళమ్మ తల్లి , చెన్నకేశవస్వామి దేవాలయంలో కొణతలు పూజలు నిర్వహించి పిఠాధిపతి పిడుగు. తరుణ్ చెన్నకేశవ ఇంటి వద్దకు వెళ్లి పిఠాధిపతిని వెంట తీసుకొని లంకన్న ఒరుగు వద్దకు వెళ్లి పిఠాధిపతి వచ్చి లంకన్నకు తీర్థం ఇచ్చి ప్రాణప్రతిష్ట చేస్తారు. ఈ సమయంలో "గోవిందా గోవిందా" జై చెన్నకేశవ నినాదాలతో వీరుల దేవాలయం ప్రాంతం మారుమోగిపోతుంది. మరోవైపు ఆచరవంతులు కత్తిసాము చేపట్టి శంకుతీర్ధ మండపంలో ఉన్న పిఠాధిపతి వద్దకు వచ్చి తీర్థం తీసుకొని వెళ్తారు. దీనితో లంకన్న ఒరుగు కార్యక్రమం ముగుస్తుంది. ఈ లంకన్న ఒరుగు కార్యక్రమంలో ఇప్పటికి లంకన్న వంశీకులు పాల్గొంటున్నారు.

లంకన్న ఒరుగు నిర్వహిస్తున్న పిఠాధిపతి

ఇంటర్నేషనల్ ఓపెన్ చెస్‌లో పొన్నూరు వాసి ప్రతిభ

ప్రజాశక్తి - పొన్నూరు

బల్గేరియాలోని అసినోవ్ గ్రాడ్ నగరంలో బల్గేరియన్ స్పోర్ట్స్ ఫెడరేషన్ సారథ్యంతో ఈ నెల 22న నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ చెస్ టోర్నమెంటులో భారత్ కు చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ ధూళిపాళ్ల బాలచంద్ర ప్రసాద్ సత్తా చాటాడు. 9 రౌండ్లకు గాను 7.5 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలచి బల్గేరియన్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకొన్నాడు. ధూళిపాళ్ల బాలచంద్ర ప్రసాద్ పొన్నూరుకు చెందిన విద్యార్థి కావటం విశేషం. దీంతో భారతీయ చెస్ క్రీడాకారులు, అభిమానులు, బంధుమిత్రులు ధూళిపాళ్లకు అభినందనలు తెలిపారు.

పోటీలో పాల్గొన్న చెస్ క్రీడాకారుడు

రోగులకు మెరుగైన వైద్య సేవలు

- జనవరికి మాతాశిశుసంరక్షణ కేంద్రం పూర్తి చేస్తాం
- ప్రజాశక్తితో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలను అందిస్తున్నామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ తెలిపారు. ఆస్పత్రిలో నిత్యం మూడు నుంచి నాలుగు వేల మంది వరకు ఔట్ పేషెంట్లు వస్తున్నారని, ఇన్‌పేషెంట్లుగా 1500 పడకలు ఎప్పుడూ పూర్తిస్థాయిలో రోగులతో నిండిపోతున్నాయని వివరించారు. రోగులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆస్పత్రిలో పలు భారీ ప్రాజెక్టులు నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని వీటిని త్వరతిగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని డాక్టర్ రమణ తెలిపారు.

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

మాతాశిశుసంరక్షణ కేంద్రం ఎప్పటికి పూర్తవుతుంది?

ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో దాదాపు రూ.100 కోట్ల వ్యయంతో 600 పడకల సామర్ధ్యంతో తలపెట్టిన మాతా శిశు సంరక్షణ కేంద్రం నిర్మాణం వేగంగా జరుగుతోంది. జనవరికి నిర్మాణాలు పూర్తవుతాయి. అంతర్గత పరికరాలు,మౌలిక వసతుల కల్పనకు రూ.28 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరాం. రూ.18 కోట్లతో ముఖ్యమైన పరికరాలు త్వరలో వస్తాయి. మరో రూ.10 కోట్లు తరువాత మంజూరు చేస్తారు. జనవరి తరువాత ఈ కేంద్రంలో తల్లి, పిల్లలకు వైద్య సేవలు ప్రారంభం అవుతాయని ఆశిస్తున్నాం.

సర్వీసు బ్లాక్ నిర్మాణం పురోగతి?

ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తలపెట్టిన సర్వీసు బ్లాక్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. ప్రముఖ పారిశ్రామిక వేత్త తులసీ రామచంద్రప్రభు, యోగేష్ సహకారంతో రూ.10 కోట్ల విరాళంతో ఈ బ్లాక్ నిర్మాణం చేపట్టాం. త్వరలో ఈపనులు పూర్తి అవుతాయి. కేన్సర్ రోగుల కోసం ప్రస్తుతం ఉన్న నాట్కో సెంటర్‌కు అదనంగా కొత్త బ్లాకు నిర్మాణం జరుగుతోంది. 100 పడకలతో ఈ భవనం నిర్మాణం వేగంగా నిర్మిస్తున్నారు. కేన్సర్ కేంద్రంలో ఇప్పటికే పెట్ స్కాన్ సౌకర్యం కల్పించారు. కేన్సర్ రోగులకు పూర్తిస్థాయిలో చికిత్సలు జరుగుతున్నాయి. పొదిలి ప్రసాద్ సూపర్ స్పెషాలిటీ బ్లాక్ పైన ప్రత్యేకంగా యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాలు ఏర్పాటుకు రెండు అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయి. త్వరలో ఈరెండు అంతస్తుల బ్లాకులు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.

ప్రభుత్వ ఆస్పత్రిపై వత్తిడి తగ్గించే చర్యలు?

ప్రభుత్వ ఆస్పత్రిపై రోగుల తాకిడి పెరుగుతున్నందున సాధారణ చికిత్సలన్నీ అర్బన్, రూరల్ పిహెచ్‌సిలలో చేయించాలని గతంలో ప్రతిపాదించాం. ఆయా పిహెచ్‌సిలలో చికిత్సలను మెరుగుపర్చేందుకు వీలుగా కొన్ని పరికరాలు,స్కానింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ విషయంపై ఉన్నతాధికారులతో చర్చిస్తున్నాం.17 ఒపి కౌంటర్లు ప్రస్తుతం పనిచేస్తున్నాయి.

అత్యవసర విభాగంలో సేవలలో జాప్యం

అత్యవసర విభాగంలో రోగులకు సేవలలో జాప్యం నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అత్యవసర చికిత్స అవసరం అయిన వారికి స్టెప్ డౌన్ ఐసియూ యూనిట్లు అందుబాటులో ఉంచాం. అదనపు సిబ్బందిని నియమిస్తున్నాం. అత్యవసర పరిస్థితుల్లో రోగి వచ్చిన వెంటనే స్పందించి చికిత్సలు అందించేలా ఏర్పాటు చేస్తున్నాం. ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్ ను 5 విభాగాలుగా మార్చి 24గంటలూ అత్యవసర కేసుల శస్త్రచికిత్సలు చేస్తున్నాం.

నేడు గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ లీగ్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 24న సోమవారం ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం క్రీడా మైదానంలో గుంటూరు జిల్లా అస్మిత అథ్లెటిక్స్ లీగ్ ఎంపికలు అండర్14, అండర్16 బాలికల విభాగంలో జరుగుతాయని సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. ఈ అస్మిత లీగ్ పోటీలు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అండ్ స్పోర్ట్స్ సౌజన్యంతో గుంటూరు జిల్లా అథెటిక్స్ లీగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలికలను ఎంపిక చేసి దేశవ్యాప్తంగా ఉన్నటువంటి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో జరిగే ఎంపికలకు ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు అండర్ 14,, అండర్ 16 బాలికలు 24వ తేదీ ఉదయం 9 గంటలకు వయసు ధ్రువీకరణ పత్రంతో పాటు ఆధార్ కార్డు తీసుకొని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సింథటిక్ ట్రాక్‌లో రిపోర్ట్ చేయాలని కోరారు.

30న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభ

ప్రజాశక్తి - గుంటూరు

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా 50వ మహాసభలు ఈనెల 30న గుంటూరులో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.కిరణ్ తెలిపారు. ఆదివారం బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు పాల్గని విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై చర్చిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా నేటికీ అనేక సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఫీజు రీయింబర్స్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని మెస్‌చార్జీలు పెంచాలని, రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ తన శాఖ మినహా అన్ని శాఖల పనులు చేస్తున్నారని విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని, యువగళం పాదయాత్రలో తను ఇచ్చిన హామీల కోసం ఆలోచించట్లేదని అన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని జూనియర్ డిగ్రీ కళాశాల కళాశాలల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మెడికల్ కాలేజీల సీట్ల అమ్మకానికి వ్యతిరేకించి నేడు అధికారంలోకి వచ్చాక అవే మెడికల్ కాలేజీలను పిపిపిల పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పాలని చూస్తున్నారని విమర్శించారు. మహాసభల జయప్రదానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.సమీర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యశ్వంత్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ దాసరి, సౌమ్య, నగర ఉపాధ్యక్షులు సుర్జిత్, నవీన్, నగర సహాయ కార్యదర్శి రాజ్, వెంకీ, కమిటీ సభ్యులు గోపి, జిష్ణు, లోకేష్, నశీర్, ఫర్హాన్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పత్తి రైతుల సమస్యలు పరిష్కరిస్తాం : కేంద్ర మంత్రి చంద్రశేఖర్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

పత్తి విక్రయాల్లో రైతులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తామని కేంద్ర కమ్యూనికేషన్ల, గ్రామీణాభివృద్ధి శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. మేడికొండూరు మండలం గుండ్లపాలెం గ్రామంలో సిసి రోడ్లను ఆయన ఆదివారం ప్రారంభించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ పత్తి రైతుల ఇబ్బందులను పరిశీలిస్తున్నామని, రైతు సమస్యల పరిష్కారానికి కచ్చితంగా ఒక పరిష్కారాన్ని అందజేసే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. కౌలు రైతులు బాగుంటేనే వ్యవసాయం బాగుంటుందని, అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు కూడా వర్తింప చేసేలా ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. కౌలు రైతులకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కొండమోడు - పేరేచర్ల రోడ్డు నిర్మాణానికి సంబంధించిన కొన్ని ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. వైసిపి హయంలో ఒక్క పరిశ్రమ ఆంధ్రప్రదేశ్ వైపు కన్నెత్తి చూడలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రానికి వందలాది పరిశ్రమలు వేలాది, లక్షలాది కోట్ల పెట్టుబడులతో వస్తున్నాయన్నారు. ప్రతి గ్రామం అభివఅద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గుండ్ల పాలెం గ్రామ అభివఅద్ధికి పెద్దపేట వేస్తామన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మల్లిపెద్ది రమేష్, గుండ్లపాలెం సర్పంచ్ పాములపాటి వెంకట కృష్ణయ్య, అబ్దుల్ ఘని, టిడిపి నాయకులు నార్నే శ్రీనివాస్ పాములపాటి శివన్నారాయణ, పంచాయతీరాజ్ ఏఈ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని